

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 21, నవంబర్ 2026 16 పేజీలు

నేరస్తులకు శిక్షలు పడేలా పటిష్ట దర్యాప్తు



16లో

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2026లో 76 కేసుల్లో 112 మందికి శిక్షలు

రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి మరింత శక్తి కలిగించు

అంజన్నా..!



2లో

కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి పాటుపడతాం

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం

కొండగట్టులో అంజన్న నిజ స్వరూపాన్ని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి అడ్లూరి



మల్యాల, ప్రభాతవార్త: తెలంగాణకే తలమానికమైన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి నిజ రూపాన్ని దర్శించుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, శుక్రవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ స్వామివారి చందన తొలగింపు అనంతరం మొట్టమొదటిసారిగా నిజరూప స్వరూప దర్శనాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించు కున్నారు, ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుం భంతో స్వాగతం పలికారు, అనంతరం వారు ఆలయంలో శ్రీ స్వామివారి అసలు రూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజల అనంతరం, మీడియాతో మాట్లాడుతూ, 60 ఏళ్లకోసారి చందనం తొలగింపు మహోత్సవం తర్వాత మొదటిసారిగా స్వామివారి దర్శనం చేసుకోవడం తమ అదృష్టమని, రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్ర మాలకు మరింత శక్తినిచ్చి రాష్ట్రం సుభిక్ష తో అన్ని రంగాలలో అభివృద్ధి హరిచేందుకు సీఎం కు మరింత శక్తి సామర్థ్యాలు కలిగించాలని కోరుతూ శ్రీ స్వామివారిని వేడుకున్నట్లు స్పీకర్ తెలిపారు,



23న కరీంనగర్‌కు నితిన్ నబీన్ రాక

లక్ష మందితో మహాపాదయాత్ర చేసేలా ఏర్పాట్లు.

హాజరు కానున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్.

దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా మహా పాదయాత్రకు ఏర్పాట్లు

ఝరూ... సర్ పేరిట రాజ్యాంగ సంస్థలపై విపక్షాల కుట్రలను తిప్పికొట్టడమే లక్ష్యం

జన సమీకరణ, మహాపాదయాత్ర ఏర్పాట్లలో నిమగ్నమైన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలు

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఈనెల 23న కరీంనగర్ కు వస్తున్నారు. సర్ పేరిట రాజ్యాంగ సంస్థలపై ఇండీ కూటమి పేరుతో విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం - అరాచకత్వాన్ని పాతరేద్దాం పేరిట కరీంనగర్ లో నిర్వహించే మహా పాదయాత్రలో పాల్గొంటారు.

2లో



అభివృద్ధి మళ్లీ పట్టాలెక్కాలంటే బీఆర్ఎస్ రావాలి

ఫోర్ వీలర్స్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గంగుల

మూడు అసోసియేషన్లకు రూ.30 లక్షలు, ప్రహరీ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు మంజూరు

రెండేళ్లలోపు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి కానుంది

2లో

కరీంనగర్ నగరం మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలంటే రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారం లోకి రావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, భవిష్యత్తులోనూ నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి కరీంనగర్‌ను హైదరాబాద్ తర్వాత అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఫోర్ వీలర్స్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కరీంనగర్, ప్రభాతవార్త

23న కరీంనగర్‌కు నితిన్ నబీన్ రాక

లక్ష మందితో మహాపాదయాత్ర చేసేలా ఏర్పాట్లు.

హాజరు కానున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్.

దేశవ్యాప్తంగా చర్చ జరిగేలా మహా పాదయాత్రకు ఏర్పాట్లు షురూ.

సర్ పేరిట రాజ్యాంగ సంస్థలపై విపక్షాల కుట్రలను తిప్పికొట్టడమే లక్ష్యం

జన సమీకరణ, మహాపాదయాత్ర ఏర్పాట్లలో నిమగ్నమైన బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ నేతలు.

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ ఈనెల 23న కరీంనగర్ కు వస్తున్నారు.సర్ పేరిట రాజ్యాంగ సంస్థలపై ఇండీ కూటమి పేరుతో విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారం చేస్తున్న నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు వివరించేందుకు ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం - అరాచకత్వాన్ని పాతరేద్దాం పేరిట కరీంనగర్ లో నిర్వహించే మహా పాదయాత్రలో పాల్గొంటారు.అందులో భాగంగా ఈనెల 23న నితిన్ నబీన్ హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో కరీంనగర్ కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. నేరుగా కరీంనగర్ వైశ్యా భవన్ వద్దకు వెళ్లి మహా పాదయాత్రలో పాల్గొంటారు. కరీంనగర్ వైశ్యా భవన్ నుండి టవర్ సర్కిల్, శాస్త్రీరోడ్ మీదుగా కమాన్ దాకా మహా పాదయాత్ర కొనసాగను నుంది. నితిన్ నబీన్ తోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామ చంద్రరావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర ఇంఛార్జీ సునీల్ బన్సల్, సహ ఇంఛార్జీలు రేఖా శర్మ, అభయ్ పాటిల్ తదితరులు ఈ మహా పాదయాత్రలో పాల్గొంటారు. ఈ మహా పాదయాత్రక పార్టీ కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులంతా హాజరై రాజ్యాంగ బద్ద సంస్థలపై ఇండీ కూటమి నేతలు చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా గళమెత్తాలని బీజేపీ తెలంగాణ శాఖ పక్షాన రామచంద్రరావు పిలుపునిచ్చారు. మరోవైపు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యంలో మహా పాదయాత్రను సక్సెస్ చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయించారు. అందులో భాగంగా కనీసం లక్ష మందితో కరీంనగర్ లో మహా పాదయాత్ర చేసేందుకు సిద్ధమ య్యారు. ఈ నేపథ్యంలో మహా పాదయాత్ర ఏర్పాట్లపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపీ, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, గంగాడి క్రిష్ణారెడ్డి, తదితరులతో బండి



సంజయ్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం నుండి దాదాపు లక్ష మంది మహాపాదయాత్రలో పాల్గొనే అవకాశ ముందని, ఏర్పాట్లు చేయాలని కోరారు. మారుమూల మండలం, గ్రామాల నుండి మొదలుకుని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ వరకు కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులంతా హాజరయ్యే అవకాశముం దన్నారు. పోలింగ్ బూత్ కేంద్రాల నుండి శక్తి కేంద్రాలు, మండలాల వారీగా సమావేశాలు నిర్వహిం చాలని మీడియా, సోషల్ మీడియా ద్వారా మహా పాదయాత్రపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. కరీంనగర్ కు తొలిసారి నితిన్ నబీన్ రాక, మహా పాదయాత్ర ఆవశ్యకతపై మీడియా, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. మహాపాదయాత్ర నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ అంతటా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు నగరాన్ని కాషాయ మయం చేయాలని ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నితిన్ నబిన్ తొలిసారి కరీంనగర్ రానున్న నేపథ్యం లో దేశవ్యాప్తంగా కరీంనగర్ పేరు మారుమోగేలా మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు సర్ పై కాంగ్రెస్, ఇండీ కూటమి పేరుతో విపక్షాలు లేనిపోని దుష్ప్రచారం చేస్తూ ఎన్నికల సంఘాన్ని నీరుగార్చే కుట్రలతో రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తూ ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండ పడ్డారు. ఈ విషయంలో వాస్తవా లను ప్రజలకు తెలియజేసేందుకే నితిన్ నబీన్ కరీంనగర్ వస్తున్నారని తెలిపారు. మహా పాదయాత్రను విజయ వంతం చేసి కరీంనగర్ సత్తాను దేశ వ్యాప్తంగా చాటాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలకు బండి సంజయ్ పిలుపునిచ్చారు.

అభివృద్ధి మళ్లీ పట్టాలెక్కాలంటే బీఆర్ఎస్ రావాలి

ఫోర్ వీలర్స్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గంగుల

మూడు అసోసియేషన్లకు రూ.30 లక్షలు, ప్రహరీ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు మంజూరు.

రెండేళ్లలోపు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి కానుంది.

కరీంనగర్, ప్రభాతవార్త : కరీంనగర్ నగరం మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలంటే రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారం లోకి రావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, భవిష్యత్తులోనూ నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి కరీంనగర్‌ను హైదరాబాద్ తర్వాత అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఫోర్ వీలర్స్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అసోసియేషన్ నిర్వాహకులు స్వాగతం పలికారు. టపాసులు పేల్చి, ఆనందోత్సాహాల మధ్య సంబరాలు నిర్వహించారు. అనంతరం గంగుల కమలాకర్ రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.అసోసియేషన్ భవన నిర్మాణానికి గతంలోనే తన వంతుగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు గంగుల గుర్తుచేశారు. సంఘం సభ్యుల సౌకర్యార్థం వేసవిని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే భవనంలో ఏసీలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సమావేశాలు, ఇతర కార్యక్రమాలు లేని సమయాల్లో భవనాన్ని సామాన్య ప్రజల శుభకార్యాలకు తక్కువ అద్దెకు కేటాయించాలని సూచించారు. దీని ద్వారా సంఘానికి కొంత ఆదాయం సమకూరడంతో పాటు భవన నిర్వహణకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని అన్నారు. సంఘాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు...గత పదేళ్లలో నగర రూపురేఖలు మార్చాం..గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ నగర రూపురేఖలు మార్చేలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గంగుల కమలాకర్ వివరించారు. నగరంలో విశాలమైన రహదారుల నిర్మాణం, ఐటీ టవర్, మానేరు రివర్ ఫ్రంట్, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం వంటి అనేక ప్రతిష్ఠాత్మక పనులను చేపట్టి కరీంనగర్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లామని తెలిపారు. అప్పట్లో



నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నగర అభివృద్ధి కుంటుపడిందని, పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు వీధిలైట్ల సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. నగరంలో గతంలో ప్రారంభించిన పలు అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే నిలిచిపోయిన పనులన్నింటినీ రాకెట్ వేగంతో పూర్తి చేస్తామని చెప్పారు. కరీంనగర్‌ను మరింత సుందరంగా, ఆధునిక సౌకర్యాలతో కూడిన నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు...రెండేళ్లలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి..కరీంనగర్‌లో భక్తుల చిరకాల ఆకాంక్షగా ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాక రెండేళ్లలోపు పూర్తి అవుతుందని తద్వారా నగరంలోని భక్తులకు ఆ స్వామి వారిని దర్శించుకునే భాగ్యం కలుగుతున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రంగా కరీంనగర్ నిలుస్తుందని పేర్కొన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి మరింత శక్తి కలిగించు అంజన్నా

కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి పాటుపడతాం

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం

కొండగట్టులో అంజన్న నిజ స్వరూపాన్ని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి అడ్లూరి

మల్యాల, ప్రభాతవార్త: తెలంగాణకే తలమానికమైన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి నిజ రూపాన్ని దర్శించుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, శుక్రవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ స్వామివారి చందన తొలగింపు అనంతరం మొట్టమొదటిసారిగా నిజరూప స్వరూప దర్శనాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించు కున్నారు, ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుం భంతో స్వాగతం పలికారు, అనంతరం వారు ఆలయంలో శ్రీ స్వామివారి అసలు రూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజల అనంతరం, మీడియాతో మాట్లాడుతూ, 60 ఏళ్లకోసారి చందనం తొలగింపు మహోత్సవం తర్వాత మొదటిసారిగా స్వామివారి దర్శనం చేసుకోవడం తమ అదృష్టమని, రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్ర మాలకు మరింత శక్తినిచ్చి రాష్ట్రం సుభిక్షం తో అన్ని రంగాలలో అభివృద్ధి హరిచేందుకు సీఎం కు మరింత శక్తి సామర్థ్యాలు కలిగించాలని కోరుతూ శ్రీ స్వామివారిని వేడుకున్నట్లు స్పీకర్ తెలిపారు, రాష్ట్రంలో ఆర్థిక లోటు కరువు పరిస్థితులను అధిగమించేందుకు సీఎం రేవంత్ ఎంతో కృషి చేస్తున్నార న్నారు, ప్రభుత్వ అందజేసే సూచనలను ప్రజలు పాటించాలని, కొండగట్టు ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సత్యం, మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచనలతో సీఎం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి నిధుల మంజూరు కి కృషి చేస్తామన్నారు, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ఆర్థిక లోటును అధిగమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అనేక ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి వందలాది కోట్ల రూపాయలను విడుదల చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, త్వరలో కొండగట్టు అంజన్న ఆలయాన్ని కూడా అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు, కొండగట్టు అంజన్న నిజ స్వరూపాన్ని దర్శనం చేసుకునే భాగ్యం లభించడం ఎంతో అదృష్టమని అన్నారు, తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగించేందుకు స్వామి వారి సంపూర్ణ ఆశీస్సులు మద్దతు ప్రజా ప్రభుత్వానికి అందించాలని శ్రీ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు, కాగా నిజరూప దర్శనం చేసుకున్న స్పీకర్, మంత్రి కి ఆలయ అధికారులు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని అందించగా, అర్చకులు తీర్థప్రసా దాలు అందజేసి శ్రీ స్వామివారి ఆశీస్సులతో సత్కరించారు, అంతకుముందు స్పీకర్ ,మంత్రి రాక సందర్భంగా పోలీసు గౌరవ వందనం నిర్వహించారు, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పీకర్ కొండగట్టు చేరుకోగానే పూల మొక్క అందించి స్వాగతించారు, కార్యక్రమంలో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లాఎస్పీ అశోక్ కుమార్, ఆలయ ఈవో అంజన రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తోపాటు మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు సర్పంచులు పాల్గొన్నారు,



ప్రముఖ వ్యాపారవేత్త పోరండ్ల ఆనందం ఆరోగ్యం విషమం

కరీంనగర్ ఆస్పత్రిలో నెల రోజులుగా చికి త్స
ఆందోళనకరంగా ఆరోగ్య పరిస్థితి..
కుమారుడు వెంకటేష్ వెల్లడి

గోదావరిఖని, ప్రభాతవార్త: ప్రముఖ వ్యాపారవేత్త, రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖుడు, పద్మశాలి సేవా సంఘం నాయకుడు పోరండ్ల ఆనందం నేత (86) ఆరోగ్య పరిస్థితి విషమంగా మారింది. గత నెల రోజులుగా కరీంనగర్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం శుక్రవారం మరింత క్షీణించిందని కుమారుడు పోరండ్ల వెంకటేష్ వెల్లడించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా చర్లబుత్కూర్‌కు చెందిన ఆనందం నేత గోదావరిఖనిలో వ్యాపార రంగంలో స్థిరపడ్డారు. మార్కండేయ కాలనీలో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నిర్వహించడంతోపాటు లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలను స్థాపించి విద్యారంగంలోనూ సేవలందించారు. ఆయన ఆధ్వర్యంలో అనేకమంది విద్యార్థులు విద్యావకాశాలు పొందారు.రాజకీయంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షుడిగా మూడు దశాబ్దాల పాటు కొనసాగి సామా జిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించారు. మార్కండేయ కాలనీ ఏర్పా



టులో, కాలనీకి ఆ పేరు రావడంలో ఆయన పాత్ర ఉంది.కాలనీలో శివాలయ నిర్మాణం కోసం ఆనందం తో పాటు మంచికట్ల వెంకటస్వామి, బిక్షపతి, దివంగత కుసుమ గోవర్ధన్ తదితరులు కలిసి ఎకరం భూమిని కేటాయించారు. ప్రస్తుతం ఆయన మార్కండేయ కాలనీ శివాలయం ట్రస్టు సభ్యుడిగా కొనసాగుతున్నారు.కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆనందం నేత స్వగ్రామమైన చర్లబుత్కూర్‌లో ఉంటున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో కరీంనగర్ ఆస్పత్రిలో చేర్పించగా, ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని కుమారుడు వెంకటేష్ తెలిపారు.

ఇందిరమ్మ బీమాకై దరఖాస్తు చేసుకోండి

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభిం చినందున, వార్డుల వారీగా ప్రజల దరఖాస్తు చేసుకోవాలని చెప్పారండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, కమిషనర్ కీర్తి నాగరాజులు కోరారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేసి స్వీకరణ పనులను ప్రారంభించారు. పట్టణంలో 1,7,8,10 వార్డులకు సంబంధించిన ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని, 2వ వార్డు ప్రజలు మార్కెట్ రోడ్డు లోని కొల్లూరి ఆనందం ఇంటి వద్ద దరఖాస్తు చేసుకోవాలని, 3వ వార్డు ప్రజలు బాలాజీ నగర్ అసోసియేషన్ లో ఏర్పాటుచేసిన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి, 4వ వార్డు ప్రజలు సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. 5వ వార్డు ప్రజలు ఇందిరా నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలి. 6, 9 వార్డు ప్రజలు సి ఎస్ ఐ చర్చి వద్ద ఏర్పాటు చేసిన సెంటర్లు దరఖాస్తు చేసుకోవాలి. 11, 14 వార్డుల ప్రజలు గౌడ సంఘంలో ఏర్పాటు చేసిన



సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలి. 12, 13 వార్డుల ప్రజలు రామాల యంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని చైర్ పర్సన్ సరిత కోరారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఇంటిలో యజమానికి భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందని 60 సంవత్సరాల లోపు కలిగిన వారు వారి కుటుంబ పెద్దగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తెల్ల రేషన్ కార్డ్, కుటుంబంలోని కుటుంబంలోని అందరి ఆధార్ కార్డులు తీసుకొని వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి, అంజయ్య, రవీందర్, లలిత, రాజయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థి

కొత్తపల్లి ప్రభాతవార్త

క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక విధాలుగా లాభాలు చేకూరుతాయని ప్రధానంగా వారికి ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడమే కాకుండా చదువులో ఎదురయ్యే చికాకును జయించవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని ఆల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో విద్యార్థి ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు క్రీడల ద్వారా విద్యార్థులకు ఎన్నో రకాలుగా విజయాలు అందుతాయని అదే విధంగా పోటీ తత్వాన్ని సైతం పెంపొందించుకుంటారని అభిప్రాయపడ్డారు. క్రీడల యొక్క ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వివిధ క్రీడల్లో నైపుణ్యం పొందిన విద్యార్థులకు నిష్ణాతులైన వ్యాయామ అధ్యాపకుల చేత శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహించనున్న పోటీలకు సైతం ఎంపిక చేస్తూ వారికి కావలసినవనరులను సదుపాయాలు కల్పిస్తూ విజయావ కాశాలను మెరుగు పరుస్తున్నామని వెల్లడించారు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి చదువులో కూడా అదే స్థాయిలో రాణించాలని సూచించారు.



క్రీడల ద్వారా విద్యార్థులకు అనేక ఉపాధి అవకాశాలు సైతం ఉంటాయని వారు గుర్తు చేశారు జిల్లా స్థాయి హాకీ పోటీలలో పాల్గొన్న ఎం.రు తిక్ రెడ్డి అండర్19 బాలుర విభాగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడని హర్షం వ్యక్తం చేస్తూ విజేతకు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి రాష్ట్ర స్థాయిలోనూ అసమాన ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

అర్హులందరూ ఈ నెల 30లోపు నమోదు చేసుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త: పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇంటింటికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మండలం లోని భీమ్‌రాజుపల్లి గ్రామంలో సర్పంచ్ కొలగాని శీలత గంగాచారి, ఉపసర్పంచ్ బొమ్మన రాజమ్మ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబానికి ఆధారంగా ఉన్న సంపాదించే వ్యక్తి (18 నుంచి 59 ఏళ్ల వయస్సు) అకాల మరణం చెందితే, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. కులగణన సర్వే ఆధారంగా అర్హత కలిగిన వారందరూ ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక శిబిరంలో ఆధార్ కార్డు వివరాలతో అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నమోదు చేసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మెన కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు



నేరాలు-దారుణాలు



సర్వ సభ్య సమావేశం రసాభాస..

తిమ్మాపూర్, ప్రభాత వార్త నవంబర్20: తిమ్మాపూర్ సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావే శానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా పలువురు సర్పంచులు సమస్యలపై గళం ఎత్తారు. ఈ క్రమంలో మొగిలిపాలెం సర్పంచ్ దాట్ల తిరుపతి గ్రామంలో జరిగిన సమస్యలపై మాట్లాడుతుండగా ఆయన మైకును తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో సిబ్బంది తీసుకున్నారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో ఎమ్మెల్యే మొగిలిపాలెం సర్పంచ్ మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది. బాయ్ కార్ట్ చేసిన సర్పంచ్.. వాగ్వాదం అనంతరం సర్పంచ్ తిరుపతి సమావేశం బహి ష్కరించి బయటికి వెళ్లారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ సర్పంచులు బయటికి వెళ్లేందుకు లేవగా వారిని ఎమ్మెల్యే వారించడంతో వారు అక్కడే ఉండి పోయారు. సమావేశంలో జరిగిన సంఘటనతో బీ ఆర్ ఎస్ సర్పంచులు గుర్రుగా ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT JAGTIAL
G.W.O.P. NO. 18 OF 2026

BETWEEN Baira Jala,
Petitioner.

And

The Sub Registrar, Korutla, and To whomsoever it may concern Respondents.
To To whomsoever it may concern (Respondent No. 2)

NOTICE

To whom so ever it may be concerned. All Take notice that the petitioner filed **FORM OF APPLICATION U/SEC. 29 OF GUARDIAN AND WARDS ACT W/R SEC. 8 OF HINDU MINORITY AND GUARDIAN SHIP ACT.** to appoint the petitioner as guardian of the person and property of the minor to enable her to sell the immovable property of the minor for utilization of funds for the welfare of the minor Baira Kedhar s/o Malleshan aged 16 years occupation student under guardianship of his natural mother Petitioner to house bearing No. 1-1-645 RCC house total site area 206.20 sq yards situated at Korutla town and mandal of Jagtial Dist through a registered Gift Deed document No. 5977/2019 dated 23-10-2019 bounded as follows:

East: Open place of Ramchandram.
West: House of Kundharapu Laxmi (H.No 1-1-644/1)
North:- Road
South: House of Bairi Sudhakar (H.No 1-1-648/1).

the matter is posted for any claims or objections from any concerned. Hence, if any persons is/are having any claims or objections they may be appear before this Hon'ble court on 02.12.2026 at 10.30 AM, either in person are through an advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the court //

18-11-2026, Jagtial.

Advocate for Petitioner:
Sd/- SANGA VIJAY SAI,
ADVOCATE,
H.No 1-1-732, Near New Municipal Office, Korutla,
Dist: Jagtial. Cell No: 9032132404.

పాస్పోర్ట్ పోయినది..

నా పేరు ఖదీజా తుల్ కుబ్రా తల్లి, ఆఫ్రిన్ సుల్తానా హైదరాబాద్, అను నా యొక్క పాస్పోర్ట్ నెంబర్ డబ్ల్యూ **1363093** గలది, కొడిమ్యాల, బస్టాండ్ నుండి జిరాక్స్ సెంటర్ వెళ్లేటప్పుడు మార్గమధ్యలో నా పాస్పోర్టు పోయినది. దొరికిన వారు సెల్ **9989 406598** కు సంప్రదించగలరు..

దక్షిణ కొరియాలో మంచాల జగన్‌కు ప్రతిష్ఠాత్మక సీఈఓ క్లబ్ అచీవర్ అవార్డు

స్టార్ హెల్త్ అంతర్జాతీయ కన్వెన్షన్‌లో ఘన సత్కారం

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ ఆరోగ్య బీమా నిపుణులు, సామాజిక సేవకులు మంచాల జగన్ దక్షి ణ కొరియా రాజధాని సియోల్‌లో ప్రతిష్ఠాత్మక స్టార్ హెల్త్ సీఈఓ క్లబ్ అచీవర్ అవార్డు అందుకున్నారు.సియోల్ నగరంలోని ప్రఖ్యాత ఫ్లోటింగ్ ఐలాండ్ వేదికగా నవంబర్ 19న నిర్వహించిన స్టార్ హెల్త్ అంతర్జాతీయ కన్వెన్షన్‌లో కంపెనీ సీఈఓ ఆనంద్ రాయ్, మార్కెటింగ్ హెడ్ హిమాన్షు చేతుల మీదుగా జగన్ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. గత పది సంవత్సరాలుగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ అడ్వైజర్‌గా పనిచేస్తున్న ఆయన, 1,250 మందికి పైగా పాలసీదారులకు నిరంతరాయ సేవలు అందిస్తూ, ఇప్పటివరకు రూ.12 కోట్లకు పైగా ఆరోగ్య బీమా క్లెయిమ్‌ల సెటిల్మెంట్‌కు కృషి చేశారు. వృత్తిపరమైన అత్యుత్తమ పనితీరుతో స్టార్ హెల్త్



సంస్థలోని ప్రతిష్ఠాత్మక సీఎండీ, చైర్మన్, సీఈఓ క్లబ్‌లలో స్థానం సంపాదించారు. ఇప్పటివరకు ఆరు అంతర్జాతీయ కన్వెన్షన్లలో పాల్గొని పురస్కారాలు అందుకున్నారు. ఆరోగ్య బీమా రంగంతో పాటు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్న జగన్‌కు ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించడం పట్ల కోరుట్లకు చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంచాల జగన్ మాట్లాడుతూ "పదేళ్లుగా నాపై విశ్వాసం ఉంచిన పాలసీదారుల ఆదరణే నా విజయానికి ప్రధాన కారణమని, పాలసీదారులకు అవసరమైన సమయంలో అండగా నిలవడమే నా లక్ష్యమన్నారు. ఈ పురస్కారం నా బాధ్యతను మరింత పెంచింది" అని పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో కోరుట్ల పట్టణానికి గుర్తింపు తీసుకువచ్చిన మంచాల జగన్‌ను పలువురు అభినందించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో ఆర్థిక భరోసా

18 నుంచి 59 సంవత్సరాల వయసు వారు అర్హులు

మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త :

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కోరుట్ల పట్టణ 13వ వార్డులతో అన్ని వార్డులలో ఆయా వార్డు ఇన్చార్జిల ఆధ్వర్యంలో నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి ఆపద సమయంలో అండగా నిలవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేస్తుందన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 5



లక్షల రూపాయల జీవిత బీమా అందించడమే ఈ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కోటి ఐదు లక్షలకు పైగా కుటుంబాలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. భూమి ఆస్తులు లేని కుటుంబాలకు సైతం జీవిత బీమా భరోసా కల్పించాలనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డు లేని అర్హులైన కుటుంబాలను సైతం గుర్తించి పథకంలో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రాఘవేంద్ర, డిఆర్డిఏ అధికారి, పలువురు కౌన్సిలర్ లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



గొర్రెలు, మేకలకు ఉచిత పోచమ్మ వ్యాధి నివారణ టీకాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



: కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా పోచమ్మ వ్యాధి నివారణ టీకాలు శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా మాదాపూర్ పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ మాట్లాడుతూ పోచమ్మ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపిస్తుందని, వ్యాధి సోకిన జీవాల్లో జ్వరం, కళ్లు,ముక్కు స్రావాలు, శ్వాసలో ఇబ్బంది, శరీరంపై బొబ్బలు, మేత తీసుకోకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని,వ్యాధి సోకిన జీవాలను వెంటనే ఇతర జీవాల నుంచి వేరు చేసి, లక్షణాలను బట్టి చికిత్స అందించాలని సూచించారు. మూడు నెలల వయస్సు దాటిన గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని, షెడ్లను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఈగలు, కీటకాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సిబ్బంది క్నట్క రమేష్ , గ్రామస్తులు మారుతి, యాదవులు పాల్గొన్నారు

ప్రమాదంలో మృతిచెందిన జర్నలిస్టు కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కు అందజేత

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన సంఘ సభ్యుడు, ఓ పత్రికలో విలేకరిగా పనిచేసిన బొజ్జ రాజ్‌కుమార్ కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతిచెందారు. ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు సంఘం ద్వారా శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో అమలు చేస్తున్న గ్రూప్ యాక్సిడెంటల్ బీమా పాలసీ ద్వారా రూ. 2 లక్షల పరిహారం మంజూరైంది. ఈ సందర్భంగా గురువారం శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ మేనేజర్ ఇంతియాజ్ షేక్, అసిస్టెంట్ మేనేజర్ కిరణ్ కుమార్ మృతుని నామినీకి రూ. 2 లక్షల బీమా క్లెయిమ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని, అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు బీమా ఆర్థిక రక్షణగా నిలుస్తుందని తెలిపారు. బీమాతో ఉండండి.. నిశ్చింతగా ఉండండి అనే సందేశంతో ప్రతి



ఒక్కరూ బీమాపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. రాజరాజేశ్వర పురుషుల పొదుపు సహకార సమితి పోరం సమితి అధ్యక్షులు పెంచాల రంగయ్య, సంఘ అధ్యక్షులు పల్లె అంజయ్య, ఉపాధ్యక్షులు సదిరే సంపత్, సంఘ పాలకవర్గ సభ్యులు నీలం సుదర్శన్, బొజ్జ ఐలయ్య, వెల్ది కనకయ్య, బొజ్జ రాజమోళి, గడ్డం శ్రీకాంత్, మమిడిపల్లి శ్రీను, ఆరెల్లి వెంకటేష్, నాగపురి శ్రీనివాస్, నాగపురి మహేష్, నీలం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఖేత్ బచావో అభియాన్ అవగాహన

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలోని నవాబుపేట రైతువేదికలో గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు, అధ్యక్షతన రైతుల సంక్షేమం, వ్యవసాయ భూముల పరిరక్షణ స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఖేత్ బచావో అభియాన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ ఖేత్ బచావో అభియాన్ ద్వారా వ్యవసాయ భూముల పరిరక్షణ, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, సహజ వనరులను సంరక్షించడం, రసాయనాల వినియోగాన్ని సమతుల్యం చేయడం, పర్యావరణహితమైన మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను రైతుల్లో ప్రోత్సహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపినారు. టి ఆ ర్ వి కే కరీంనగర్ శాస్త్రవేత్త మధుకర్ రావ్ పంటల వైవిధ్యాన్ని పాటించాలని, జీరో టిల్లెజి విధానం లో మొక్కజొన్న ప్రొద్దు తిరుగుడు సాగు చేయాలని వివరించారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు ఆరుతడి పంటల కోసం పొద్దు తిరుగుడు విత్తనాలను ఉచితంగా అందజేస్తుంది కావున దుక్కి దున్నకుండా పొద్దు తిరుగుడు సాగు చేసుకుని రైతులు ఆర్థికంగా బలపడాలని తెలియజేశారు. ఏ ఎం సి చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పాడి పశు పంటలతో కూడిన సుస్థిర వ్యవసాయం చేస్తూ నేల సారం ని పెంచి భవిష్యత్ తరాల వారికి నేల ని ఆర్యోగ్యం గా అందించాలని రైతులను కోరారు. కేవీకే జమ్మికుంట శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నేల, సురక్షితమైన ఆహార ఉత్పత్తి రైతుల ఆర్థిక స్థిరత్వానికి భూమిని కాపాడుకోవడం ఎంతో అవసరమని తెలియచేయడం జరిగింది. ఎల్నినో కారణం గా నీటి లభ్యత కూడా తక్కువగా ఉంటుంది కాబట్టి తక్కువనిటితో



పండించే కూరగాయల సాగు చేయడం మంచిదని కార్యక్రమంలో వివరించారు..కార్యక్రమంలో ఏ డీ ఏ శ్రీధర్ వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు మాట్లాడుతూ, వ్యవసాయ భూమిని కాపాడటం అంటే కేవలం ప్రస్తుత పంటను కాపాడటం మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను, సురక్షితమైన ఆహారాన్ని అందించేందుకు బాధ్యత వహించడం అని పేర్కొన్నారు. రైతులు సమిష్టిగా భూమి, నీరు, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పిల్లి కొమురయ్య, నాయకులు అందె సురేష్, సాంబారి బాబు, ఏఈఓలు సౌమ్య , సతీష్ , ప్రణయ్, ఖలీల్, రాకేష్ హాజరయ్యారు.

మైనార్టీ గురుకులం అకస్మిక తనిఖీ

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:మండల కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల మానకొండూర్ బాలుర కు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జలాలుద్దీన్ అక్బర్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను పరిశీలించి, 5వ, 8వ మరియు 10వ తరగతుల విద్యార్థులతో ముచ్చటించారు. జాతీయ స్థాయి క్రీడల్లో విద్యార్థులు సాధించిన అద్భుత విజయాలు, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యకలాపాల్లో వారి సృజనాత్మకత, గణితంలో టేబుల్స్ పై వారికున్న పట్టు, అలాగే విద్యా రంగంలో కనబరుస్తున్న ప్రశంసనీయమైన ప్రతిభను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిశెట్టి సంపత్ , ఉర్దూ అధికారి అఖీల్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గన్నేరువరం ముదిరాజ్ యూత్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

గన్నేరువరం, ప్రభాతవార్త:



గన్నేరువరం ముదిరాజ్ యూత్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దానవేణి పర్శరాములు, ఉపాధ్యక్షుడిగా కూన కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా రంగణవేణి అభిలాష్, కార్యదర్శిగా బోయిని అరవింద్, క్యాషియర్‌గా బోయిని మల్లేశం, రైటర్‌గా గరిగె మధు, ముఖ్య సలహాదారుగా రంగణవేణి సాయికుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రాఘుల శ్రీనివాస్, కుంభం సురేష్, రంగణవేణి హరీష్, గువ్వ నవీన్, కూన శివ ఎంపికయ్యారు. ఎన్నికైన వారికి యూత్ తరఫున అభినందనలు తెలిపారు.

మార్కెట్ యార్డుకు మహర్ధ!

వేములవాడ రూరల్‌కు నూతన ఎమ్మార్వో కార్యాలయం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

రైతులకు మెరుగైన మార్కెట్ సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి గ్రామంలో రూ.3.94 కోట్ల నిధులతో చేపట్టనున్న నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే వేములవాడ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.75 లక్షలతో నిర్మించనున్న కవర్ షెడ్ల పనులకు జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.7 కోట్లకు పైగా అంచనాలతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. మొదటి దశలో రూ.3.94 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించామని, రెండో దశలో మరో రూ.3 కోట్లకు పైగా నిధులతో షెడ్ల నిర్మాణం, మార్కెట్ కమిటీ కార్యాలయ భవనం తదితర అభివృద్ధి పనులు చేపడతామని వెల్లడించారు. రైతుల అవసరాలకు అనుగుణంగా అదనంగా రూ.70 లక్షలతో మోలిక సదుపాయాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.గతంలో మార్కెట్ యార్డుకు కేటాయించిన స్థలం అనువుగా లేకపోవడంతో రైతులకు ఉపయోగపడేలా నూతన స్థలంలో మార్కెట్ యార్డు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ పాలకవర్గం చేసిన కృషి, ప్రతిపాదనల మేరకు ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు మంజూరు చేయించామని చెప్పారు. ప్రజాప్రతినిధులకు



పదవులు శాశ్వతం కాదని, ప్రజల కోసం చేసిన అభివృద్ధి పనులే చిరకాలం గుర్తుండిపోతాయని అన్నారు.వేములవాడ రూరల్‌కు నూతన ఎమ్మార్వో కార్యాలయం వేములవాడ రూరల్ మండలానికి నూతన ఎమ్మార్వో కార్యాలయం మంజూరైందని , ఇందుకోసం రూ.2 కోట్లకు పైగా నిధులు అందుబాటులోకి రానున్నాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. శాత్రాజ్‌పల్లి, చెక్కెపల్లి, మర్రిపల్లి, హనుమాజీపేట గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండేలా ఎకరం స్థలంలో కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపించామని, త్వరలోనే నిర్మాణ పనులకు చర్యలు చేపడతామని వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆది శ్రీనివాస్ అన్నారు. రైతులకు అవసరమైన మోలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజు, మర్రిపల్లి సర్పంచ్ లాస్య ప్రణీత్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ వకుళాభరణం శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుంద రెడ్డి, మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

..మెట్‌పల్లిలో నూతనంగా మంజూరైన 3737 సామాజిక భద్రతా పింఛన్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,వెలమ సంఘ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం నిర్వహించిన నూతన సామాజిక భద్రతా పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, వెలమ సంఘ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు లు పాల్గొని నూతనంగా పింఛన్ల మంజూరైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కొత్తగా పింఛన్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులకు పింఛన్ల ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత అందుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్తగా పింఛన్ల మంజూరైన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణంలో నూతనంగా మంజూరైన సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సామాజిక భద్రతా పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతి నెలా అందే పింఛన్ వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని అన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం నూతన సామాజిక భద్రతా పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.నూతన పింఛన్ల ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర వర్గాలకు ప్రతి నెలా ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఇంకా అర్హత ఉండి పింఛన్లు పొందని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి దరఖాస్తులను పరిశీలించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు తమ వివరాలు, అవసరమైన పత్రాలను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలమ సంఘ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ, సామాజిక భద్రతా పింఛన్లు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, నిరుపేదలకు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పింఛన్ సొమ్మును వారి అవసరాలకు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, డీఆర్‌డీఓ రఘువరన్, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి,కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్,ఎంపీడీవో, తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ముంగిటకు చేరిన చేపల విక్రయాలు,.

.ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎండు రొయ్యలు, వట్టి చేపల విక్రయాలను చేపట్టారు.గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి ఎండు రొయ్యలు, వట్టి చేపలను ప్రజలకు అందుబాటులో ఉంచి విక్రయించారు.ఈ సందర్భంగా మత్స్య సహకార సంఘం సభ్యులు మాట్లాడుతూ ఎండు రొయ్యలు, చేపలు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలని, వీటిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయని వివరించారు. ప్రజలకు నాణ్యమైన



చేపల ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామంలో విక్రయాలు చేపట్టినట్లు తెలిపారు.ఈ విక్రయాలకు గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. పలువురు ప్రజలు ఆసక్తిగా ఎండు రొయ్యలు, వట్టి చేపలను కొనుగోలు చేశారు. గ్రామస్థులకు నేరుగాఅందుబాటులోకి వచ్చి విక్రయాలు చేపట్టడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిన్న రమేష్, ఎనగంటి నారాయణ, జిన్న అర్జున్, జిన్న సత్తయ్య, చిద్రవేణి ప్రభాకర్, రేగుల పరశురాములు, జిన్న దుర్గయ్య, ఎనగంటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్ పై ఘోర రోడ్డు ప్రమాదం

లారీ ఢీకొని మహిళ దుర్మరణం..

లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:లారీ ఢీకొన్న ప్రమాదంలో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బవాడకు చెందిన మాన్కుల చిన్నక్క అలియాస్ బొన్నక్క (65) పనుల నిమిత్తం ఎలక్ట్రిక్ స్కూటీపై వెంకట్రావుపేట వైపు నుంచి మెట్‌పల్లికి వస్తున్నారు.ఈ క్రమంలో నిజామాబాద్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న టీజీ 16 టీ 2229 నంబరు గల లారీ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జిపై వెనుక నుంచి స్కూటీని బలంగా ఢీకొట్టింది. అనంతరం మహిళను కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో ఆమె తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు లారీని వెంబడించి పట్టణంలోని వై కన్వెన్షన్ హాల్ సమీపంలో లారీతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్‌పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

స్వయం సహాయక సంఘాలకు సొంత గూడు..

రూ. 10 లక్షలతో భవన నిర్మాణం

మల్లాపూర్ ప్రభాతవార్త



:గ్రామీణ ప్రాంతాల్లో మోలిక సదుపాయాల కల్పనతో పాటు, మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో వి.బి.జి రామ్ జి పథకం కింద మంజూరైన రూ. 10 లక్షల నిధులతో చేపట్టనున్న మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. మహిళల ఐక్యతకు, వారి సమావేశాలు మరియు పొదుపు కార్యకలాపాల నిర్వహణకు ఈ నూతన భవనం వేదికగా నిలవనుంది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అల్వాల శ్రీకాంత్, తండా సర్పంచ్ లకావత్ క్రాంతి జవహర్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరా క్రాంతి పథం సామాజిక సమన్వయకర్త స్రవంతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 22 న కరీంనగర్ లో జరిగే డిగ్రీ అతిథి అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

పెద్దపల్లి జిల్లా అతిథి అధ్యాపకులు అధ్యక్షులు ఉడుత ముకుందం

రామగిరి ప్రభాతవార్త

ఈనెల 22న కరీంనగర్ లోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలోఉమ్మడి కరీంనగర్, వరంగల్ ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాలకు చెందిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా అతిథి అధ్యాపకులు అధ్యక్షులు ఉడత ముకుందం శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీ సి ఈ జేఏసీ చైర్మన్ గౌరవ డాక్టర్ కె. సురేందర్ రెడ్డి హాజరుకానున్నారనిఈ సమ్మేళనంలో నాలుగు ఉమ్మడి జిల్లాలకు చెందిన గెస్ట్ లెక్చరర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమవృత్తిపరమైన సమస్యలు, ఉద్యోగ భద్రత, వేతనాలు, సర్వీస్ రెన్యువల్ తదితర అంశాలపై చర్చించనున్నట్లు అలాగే గెస్ట్ లెక్చరర్ల ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవడం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. గెస్ట్ లెక్చరర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను సానుభూతితో పరిశీలించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటుందని ఆకాంక్షించారు. గెస్ట్ లెక్చరర్లందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గెస్ట్ లెక్చరర్లందరూ ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరై కార్యక్రమాన్ని విజవంతం చేయాలని ఆయన కోరారు.
.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు.మెట్‌పల్లి పట్టణంలోని 17వ వార్డులో శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని, వార్డు ప్రజలకు పథకం లక్ష్యాలు, ప్రయోజనాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న సంపాదించే వ్యక్తి అనుకోని



పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి

రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

మల్లాపూర్, ప్రభాతవార్త:

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా తెలంగాణ గవర్నర్, భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు శివప్రతాప్ శుక్లా పిలుపు మేరకు శుక్రవారం మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జగిత్యాల జిల్లా రెడ్‌క్రాస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత శారీరకంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా సామాజిక సమస్యలు కూడా



ఎదురవుతాయని వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 68 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా శాఖ కోశాధికారి పూదరి నరేందర్ గౌడ్, అధ్యాపకులు బొక్కల రాజేశం, పాలోజి మహేష్ చారి, అనుముల రాజేందర్, మణుపాటి రజిత, రుద్ర రజని తదితరులు పాల్గొన్నారు.

సంజీవని వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన వీసీ సజ్జనార్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

సామాజిక సేవా కార్యక్రమాలతో యువతను చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్న మెట్‌పల్లి పట్టణానికి చెందిన యువకుడు ఎనుగందుల ఉదయ్ కుమార్ తన మిత్రులతో కలిసి సంజీవని వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించారు. 3 వేల మందికి పైగా స్వచ్ఛంద సేవకుల సహకారంతో విద్య, వైద్యం, ఉపాధి, క్రీడలు, సంస్కృతి, పౌర రక్షణ, రవాణా, అటవీ, వన్యప్రాణుల సంరక్షణ, వ్యవసాయం తదితర రంగాల్లో 200కు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించడమే లక్ష్యంగా ట్రస్ట్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర మరియు పౌర రక్షణ విభాగం డీజీ వీసీ సజ్జనార్ ఐపీఎస్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ట్రస్ట్ పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల గురించి సజ్జనార్ అడిగి తెలుసుకుని ట్రస్ట్ సభ్యులను



అభినందించారు.ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎనుగందుల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పోస్టర్ ఆవిష్కరణకు విలువైన సమయాన్ని కేటాయించి ప్రోత్సహించిన వీసీ సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇప్పటివరకు సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న స్వచ్ఛంద సేవకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎనుగందుల ఉదయ్ కుమార్, గుంటుక సాగర్, శ్రీరాముల మహేష్, కటుకం శివకుమార్, రాచర్ల వివేక్, మగ్గిడి రవికుమార్, హిమాన్షు, మన్మత్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరుస్తున్న ఇందిరమ్మ పథకం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త

పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్ల నర్సయ్య కు చెందిన ఇందిరమ్మ ఇల్లు ను శుక్రవారం సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ తో కలిసి జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారుని కుటుంబానికి కృష్ణారావు నూతన వస్త్రాలు బహుకరించారు ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ..అర్హులైన



నిరుపేదలకు సొంత ఇల్లు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని,ఇల్లు లేని పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు .ప్రతి నిరుపేద కుటుంబానికి ఆత్మగౌరవంతో జీవించేలా సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు గూడూరి తిరుపతి, గొరుమంతుల ప్రవీణ్,నాయకులు పిడుగు తిరుపతి రెడ్డి,ఆరేళ్ళ చిరంజీవి,సుంకెట ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు సొంత గూడు.. రూ. 10 లక్షలతో భవన నిర్మాణం

మల్లాపూర్ ప్రభాతవార్త

:గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో వి.బి.జి రామ్ జి పథకం కింద మంజూరైన రూ.

10 లక్షల నిధులతో చేపట్టనున్న మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు శుక్రవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు. మహిళల ఐక్యతకు, వారి సమావేశాలు మరియు పొదుపు కార్యకలాపాల నిర్వహణకు ఈ నూతన భవనం వేదికగా నిలవనుంది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట మాధురి రాజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అల్వాల శ్రీకాంత్, తండా సర్పంచ్ లకావత్ క్రాంతి జవహర్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరా క్రాంతి పథం సామాజిక సమన్వయకర్త స్రవంతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా కార్యక్రమం తనిఖీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త

:ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం హుజురాబాద్ మండలం శాలపల్లి ఇందిరానగర్ గ్రామంలో హుజురాబాద్ ఆర్డీఓ నాయక్ వాడి జల కుమారి సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల వివరాలను,

అధికారులు నమోదు చేస్తున్న తీరును పరిశీలించి వివిధ సూచనలు అందించారు. తప్పనిసరిగా అన్ని రకాల వివరాలను అందులో పొందుపరచాలని అన్నారు. గ్రామ సర్పంచ్ కొడిగూటి కిరణ్ ను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ వెంట హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత, తహశీల్దార్ జక్కని నరేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

బీజేపీ కౌన్సిలర్ బొడ్ల రమేష్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలోని 26వ వార్డులో ఆరే కటిక సంఘ భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని బీజేపీ కౌన్సిలర్ బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఆన్‌లైన్‌లో బీమా పథకానికి నమోదు చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ బొడ్ల రమేష్ మాట్లాడుతూ వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకంలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బొడ్ల గౌతమ్, కట్ట శ్రీకాంత్, ముక్క మధు, వార్డు అధికారి మార్గం రాకేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు కలాలి లత, ఆర్‌పీ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

నేటి లోక్ అదాలత్ విజయవంతం చేద్దాం

జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ డి. నాగేశ్వర్ రావు



.మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:

దేశవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ చెక్ బౌన్స్ లోక్ అదాలత్ ని విజయవంతం చేద్దాం అని జగిత్యాల జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు విజ్ఞప్తి చేసారు. శుక్రవారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ గదిలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ, మెట్ పల్లి న్యాయవాదుల సహకారంతో గత చెక్ బౌన్స్ లోక్ అదాలత్ లో జిల్లాలో మెట్ పల్లి కోర్టు ప్రథమ స్థానంలో నిలిచిందని గుర్తు చేసారు. రేపటి లోక్ అదాలత్ లో కూడా మెట్ పల్లి కోర్టులో అత్యధిక కేసులు పరిష్కరించడానికి న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వినుకొండ మాధవి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్య రాజారాం, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఉపాధ్యక్షురాలు మెడిచేల్మల సుమలత, మీడియాషన్ సభ్యులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్, లోక్ అదాలత్ మెంబెర్ జేడి సుధాకర్, న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, ఏలేటి నరేందర్ రెడ్డి, కంతి మోహన్ రెడ్డి, కట్టా నర్సా గౌడ్, పోలకొండ దయాకర్ వర్మ, గడ్డం శంకర్ రెడ్డి, బోడ లక్ష్మణ్, అబ్దుల్ రజాక్, తెడ్డు ఆనంద్, రాంపల్లి జగన్, మోహ్మద్ నయిమోద్దీన్, కాజీపేట స్రవంతి, బిగుల్లా శంకర్, మగ్గిడి నర్సయ్య, మగ్గిడి హరిభూషన్, గురిజెల గోపి, తుల రాజేందర్, ఒజ్జెల శ్రీలేఖ, చింతకుంట శంకర్ ఉన్నారు.

ఓబులాపూర్ తండాలో ఇందిరమ్మ జీవిత బీమా ప్రారంభం

మల్లాపూర్ ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఖిఇందిరమ్మ జీవిత బీమాఖి పథకం శుక్రవారం ఓబులాపూర్ తండా గ్రామపంచాయతీలో లాంఛనంగా ప్రారంభమైంది. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో చేపట్టిన ఈ పథకం నమోదు ప్రక్రియను అధికారులు పరిశీలించారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లకావత్ క్రాంతి జవహర్, మండల అభివృద్ధి అధికారి అల్వాల శ్రీకాంత్, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీమా దరఖాస్తులో వివరాల నమోదు పక్కాగా ఉండాలి

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వివరాలు అందరికీ చేరవేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా బీమా దరఖాస్తులో వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా శుక్రవారం జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి కుటుంబాల నుంచి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 23 వ వార్డు లో ఏర్పాటు చేసిన కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్రస్థాయిలో కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయగా పరిశీలించారు. సిరిసిల్లలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను జిల్లా కలెక్టర్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, అధికారులతో కలిసి



ఆవిష్కరించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శిబిరాలు డిసెంబర్ 19వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ లు ఉన్నాయని వివరించారు. బీమా వివరాల నమోదు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. అర్జీదారులు రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలు ఇవ్వాలని సూచించారు. అన్ని ప్రత్యేక కేంద్రాల్లో బీమా వివరాలు, నామినీ వివరాలు పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, నోడల్ అధికారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సిరిసిల్ల 23వ వార్డు సభ్యురాలు ఆడెపు చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్లు జయంత్, మహేష్ తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక గొప్ప సంక్షేమ పథకమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పట్టణ అధ్యక్షుడు అందజేశా రు . ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో మేలు చేకూరుతుందన్నారు . తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ, పేద బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు. 18 నుండి 59 సంవత్సరాలు వరకు ప్రతి ఒక్కరికి 5 లక్షల



ఇందిరమ్మ బీమా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోలకాని రాజేశం , ఆడెపు ప్రసాద్ , నూనె శ్రీనివాస్ , పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి కోడం నాగభూషణం, కత్తెరపాక ఎల్లయ్య , అనవేని మల్లేశం,తడుక వెంకటేశం సదుల గంగాధర్, కోలకాని ఎల్లయ్య అబ్బగోని పరశురాం మైలారం నాగరాజ్ ఎర్ర నరసయ్య మైలారం నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు

పేద కుటుంబాలకు రూ.5 లక్షల బీమా భరోసా

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం మండలంలోని వెల్జీపూర్‌లో పథకాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ఎలాంటి ప్రీమియం లేకుండా రూ.5 లక్షల జీవిత బీమా కల్పించడం ద్వారా కుటుంబ పెద్దను కోల్పోయిన వారికి ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ



ఇళ్లు,కొత్త రేషన్ కార్డులు,చేయూత పింఛన్లు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు.నిరుద్యోగులకు 60 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రామకృష్ణ,ఎంపీడీవో శశికళ,తహసీల్దార్ సురేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ ఊట్కూరి వెంకట రమణారెడ్డి,సర్పంచ్ నాయిని నవీన్ కుమార్,మామిడి రాజు,నేరెళ్ల విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచనల మేరకు మండలంలోని వల్లంపట్లతో పాటు అన్ని గ్రామాల్లో శుక్రవారం సర్పంచుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామాల్లోని నాయకులు,ప్రజాప్రతినిధులు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ఉద్దేశ్యం,ప్రయోజనాలను ప్రజలకు వివరించి,అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.ముఖ్యంగా నమోదు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అర్హులైన వారు ముందుగానే వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రజలకు సమాచారం చేరవేసి,ఎవరూ అవకాశాన్ని కోల్పోకుండా నాయకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రభుత్వ పథకం ప్రయోజనాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేయాలని వల్లంపట్ల సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ కోరారు.

మామిడి చెట్టుకు నిప్పంటించాడని దంపతులపై దాడి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని చిక్కుడువానిపల్లి గ్రామంలో వరి కొయ్యలు కాల్చిన విషయంలో జరిగిన వివాదం దాడికి దారితీసింది.గ్రామానికి చెందిన లాల రమేష్ తన వరి పొలంలో కొయ్యలను కాల్చగా,పక్కనే ఉన్న మామిడి చెట్టుకు మంటలు అంటుకున్నాయి.దీంతో మామిడి చెట్టు యజమాని కంకటి మొండయ్య,అతని భార్య మనెవ్వ కలిసి గురువారం రాత్రి 7 గంటల సమయంలో రమేష్ ఇంటికి వెళ్లి ఈ విషయమై గొడవకు దిగారు.ఈ క్రమంలో మొండయ్య కర్రతో రమేష్‌తో పాటు అతని భార్య మంగపై దాడి చేయడంతో ఇద్దరికీ రక్తగాయాలయ్యాయి.బాధితుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ పాఠశాలకు ధ్వని పరికరం విరాళం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని సిరికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభ్యాసానికి,పాఠశాల కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ పేర్కొన్నారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అవసరాల నిమిత్తం వైర్‌లెస్,బ్లూటూత్ సౌకర్యంతో పాటు ఛార్జింగ్ చేసుకునే వీలున్న మొబైల్ ధ్వని వ్యవస్థను ధారవేణి రాజయ్య యాదవ్ ఆర్థిక సహకారంతో కొనుగోలు చేశారు.ఈ పరికరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌కు అందజేశారు.సిరికొండ గ్రామ రెండో వార్డు సభ్యుడు ఉమ్మారవేణి శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ధ్వని పరికరాన్ని ప్రధానోపాధ్యాయుడికి అందించారు.పాఠశాలలో జరిగే ప్రార్థనా కార్యక్రమాలు,సమావేశాలు,విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,ఇతర విద్యా సంబంధిత కార్యక్రమాలకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడనుంది.

సిరిసిల్ల వార్త



వృద్ధులకు చేయూతనందించిన వెంకటేశ్వర్ రావు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావు పుత్రుడు సాయిరాం జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం 45 మంది పేదలకు,45 మంది వృద్ధులకు బ్రాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,కొమ్మెట రాజమాల్లు,ఉప సర్పంచ్ గాడిచర్ల రామచంద్రం,కొమ్మెట అంజలి,సీలేరు స్వామి,బొమ్మ సతీష్,తదితరులు పాల్గొన్నారు.

నిత్య పతాకావిష్కరణ.. 125 రోజుల మైలురాయి

సామాన్యులకూ త్రివర్ణ పతాక వందనం అవకాశం అభినందనీయం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (కోఎడ్యుకేషన్)లో నిర్వహిస్తున్న ఖినిత్య జాతీయ పతాకావిష్కరణఖి కార్యక్రమం శుక్రవారంతో విజయవంతంగా 125వ రోజుకు చేరుకుంది. ఈ ప్రత్యేక ఘట్టానికి ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గత విద్యాసంవత్సరంలో ఈ కళాశాల నుంచి రాష్ట్ర స్థాయి (స్టేట్) ర్యాంకులు సాధించిన ముగ్గురు విద్యార్థినుల తండ్రి కావడం విశేషం.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కేవలం ప్రముఖులకే కాకుండా సామాన్యులకు, విద్యార్థులకు సైతం ప్రతిరోజూ జాతీయ జెండాను ఎగురవేసే అవకాశం కల్పించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు ఇదొక వినూత్న ప్రయత్నమన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరై, అధ్యాపకుల బోధనలను శ్రద్ధగా వింటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తద్వారా తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు సామల వివేకానంద్, కనకయ్య, రాజయ్య, చంద్రమోళి, విజయ, రాజశేఖర్, సుజిత, నర్మద, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బండి సంజయ్ పాదయాత్రకు తరలిరావాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ నెల 23న ప్రారంభించనున్న పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఇల్లంతకుంట మండల బీజేపీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్,మహిళా నాయకురాలు అంజలి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నాయకులు,కార్యకర్తలు ఐక్యతతో పనిచేస్తూ పాదయాత్రకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.అనంతరం ముఖ్య అతిథులను మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మారవేణి దివ్య,మండల కార్యదర్శి అలవాల భారతి శాలువాలతో సత్కరించారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్,మాజీ అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్,జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్,కరికె నవీన్,పినికాసి అనిల్,చిమ్మన గొట్టు శ్రీనివాస్,మారవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు చలి నుంచి రక్షణ కల్పించాలి

జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్వీ నాయకుల వినతి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత నుంచి గురుకుల పాఠశాలల విద్యార్థులకు తక్షణమే రక్షణ కల్పించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాల్లో సరిపడా దుప్పట్లు, ఉదయం స్నానాలకు వేడినీటి సౌకర్యం లేక పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చల్లటి నీటితో స్నానాలు చేయడం వల్ల చిన్నారుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదముందన్నారు. ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో కనీస సౌకర్యాలు కరవయ్యాయని విమర్శించారు. జిల్లాలోని అన్ని గురుకులాల్లో అధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి నాణ్యమైన దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేయడంతో పాటు వేడినీటి వసతి కల్పించాలని, నిరక్ష ్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్, బల్యాల ప్రవీణ్, చెట్టిపెల్లి హరీశ్, మారం కార్తికేయ పటేల్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి అండగా జగిత్యాల ప్రెస్ క్లబ్..

..ఉపాధ్యక్షుడి తండ్రి మృతికి సంతాపం.. ..రూ.10 116,వేల అందజేత..

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..

: జర్నలిస్టుల సంక్షేమం, వారి కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా జగిత్యాల ప్రెస్ క్లబ్ మరోసారి తన బాధ్యతను చాటుకుంది. ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బద్దెనపల్లి మల్లేశం తండ్రి కొమురయ్య మృతి చెందడంతో, వారి కుటుంబానికి అండగా నిల్చుస్తూ క్లబ్ తరఫున రూ.10116 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు వృత్తిపరమైన బాధ్యతలు నిర్వహించడంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం పట్ల కూడా సంఘం బాధ్యతగా వ్యవహరిస్తుందని పేర్కొన్నారు.



సభ్యుల కుటుంబాల్లో ఎదురయ్యే కష్టసుఖాల్లో ప్రెస్ క్లబ్ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మనోధైర్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, ప్రెస్ క్లబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, కార్యవర్గ సభ్యులు గంగాధర్, జిల్లా సంయుక్త కార్యదర్శిగా కోరెపు రాజకుమార్, సీనియర్ జర్నలిస్టు బండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టే 'సోకింగ్ రోడ్స్'.. జగిత్యాల విద్యార్థి వినూత్న ఆలోచన

జగిత్యాల,టౌన్ ప్రభాతవార్త:

వర్షపు నీటిని వృథా కాకుండా భూమిలోకి ఇంకించి భూగర్భ జలమట్టాలను పెంచడంతో పాటు, పట్టణాల్లో వరదల ముప్పును నివారించే లక్ష్యంతో జగిత్యాలలోని జ్యోతి హైస్కూల్ 7వ తరగతి విద్యార్థి కె. మణిదీప్ 'సోకింగ్ రోడ్స్' అనే వినూత్న ప్రాజెక్ట్‌ను రూపొందించారు.ప్రస్తుతం పట్టణాలు,నగరాల్లో సాధారణ రహదారులపై పడిన వర్షపు నీరు కాలువల ద్వారా వృథాగా బయటకు వెళ్లిపోతోందని,దీనివల్ల ఒకవైపు వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచి వరదలు, ప్రమాదాలు సంభవిస్తుండగా,మరోవైపు భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత ఏర్పడుతోందని విద్యార్థి పేర్కొన్నారు.ఈ సమస్యకు పరిష్కారంగా నీటిని తనలోకి పీల్చుకోగల పోరస్ లేదా పర్మియబుల్ కాంక్రీట్‌తో రోడ్లను నిర్మించాలని,తద్వారా వర్షపు నీరు రోడ్డు కింద ఏర్పాటు చేసిన ఇసుక, కంకర పొరలలోకి చేరి క్రమంగా భూమిలోకి ఇంకుతుందని వివరించారు. దీనికి తోడు రోడ్ల వెంబడి రీఛార్జ్



పిట్స్,ఇంకుడు గుంతలు,రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో పాటు,భారీ వర్షాలు కురిసినప్పుడు అదనపు నీరు సురక్షితంగా డ్రైనేజీ వ్యవస్థలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు .ఎల్‌నినో ప్రభావం,వాతావరణ మార్పులు,అస్థిర వర్షపాతం నేపథ్యంలో అందుబాటులో ఉన్న ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టడం ఎంతో అవసరమని ,ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా కొన్ని పట్టణాలు, నగరాల్లో అమలు చేసి,విజయవంతమైన ప్రాంతాల్లో విస్తరించాలని కె.మణిదీప్ ఆకాంక్షించారు.ప్రతి వర్షపు నీటి బొట్టు భూమిలోకి ఇంకాలి-ప్రతి నగరం వరద రహితంగా మారాలి అనే నినాదంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించినట్లు తెలిపారు.

మహిళా సంఘాల బలోపేతానికి డిజిటల్ సేవలు.

. రిట్జ్ పే లావాదేవీలపై సభ్యులకు అవగాహన

. పుస్తక నిర్వహణ, లోకోస్ యాప్‌లో సభ్యుల నమోదు పరిశీలన

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో శ్రీలక్ష్మి మ్మ, అంజనీ గ్రామ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సెర్ప్ ఐటీ డైరెక్టర్ కాసినాథ్, ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సుధాకర్, ఏడీఆర్డీఓ సునీత, డీపీఎం రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సెర్ప్ ఐటీ డైరెక్టర్ కాసినాథ్ మాట్లాడుతూ గ్రామ సంఘాల సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, సంఘాలకు సంబంధించిన పుస్తకాల నిర్వహణలో పారదర్శకత పాటించాలని సూచించారు. లోకోస్ యాప్‌లో సభ్యుల నమోదు, సంఘాల వివరాలు, ఇతర డేటాను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాల్లో డిజిటల్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.



అనంతరం రిట్జ్ పే ప్రతినిధులు స్మార్ట్‌ఫోన్ ద్వారా రిట్జ్ పే యాప్‌ను ఉపయోగించి సంఘ సభ్యుల ఆర్థిక లావాదేవీలు ఎలా నిర్వహించాలి, డిజిటల్ చెల్లింపులు ఎలా చేయాలి అనే అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. డిజిటల్ విధానంలో లావాదేవీలు నిర్వహించడం వల్ల సమయం ఆదా కావడంతో పాటు ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత, ఉపసర్పంచ్ సాయి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్య, ఏపీఎం మల్లేశం, సీసీలు మరియా, కమల, వీఓఏలు మంజుల, స్రవంతి, వీఓ అధ్యక్షులు, సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతకు నాంది

- మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.జగిత్యాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి 54వ బాల వైజ్ఞానిక ప్రదర్శన (202627), 13వ ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ , జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ - 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ సంగనబట్ల దినేష్.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో ఆవిష్కరించి, వాటి ఉపయోగాలను వివరించడం అభినందనీయమని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల పరిశోధనా దృక్పథం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు ఇవి పునాదిగా నిలుస్తాయని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు కాబట్టి విజ్ఞానాన్ని ఆచరణలోకి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని సూచించారు.అలాగే పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఎంతో అవసరమని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం, రీసైక్లింగ్, కంపోస్ట్ తయారీ వంటి అంశాలను పాఠశాల స్థాయి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. తరగతి గదుల నుంచే చెత్తను సక్రమంగా వేరు చేసే అలవాటును ప్రారంభించడం ద్వారా పరిశుభ్రత,



పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతాయుతమైన భావన పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి అంశాలపై ప్రదర్శనలు రూపొందింప చేయుటకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వైజ్ఞానిక ప్రదర్శనల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుతున్న విద్యార్థులందరినీ, వారికి మార్గదర్శకత్వం అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ప్రదర్శనల్లో విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి కొత్త ఆలోచనలతో ముందుకు సాగి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము , కౌన్సిలర్లు దయాల చంద్రకళ శంకర్, అరవ లక్ష్మి మ్మ, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థులు ఎంపిక

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

క్రీడారంగంలో జ్యోతి హైస్కూల్ - ఐఐటీ !! నీట్ అకాడమీ విద్యార్థినులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో 2026 సెప్టెంబర్ 29న నిర్వహించిన అండర్17 జోనల్ స్థాయి హాకీ పోటీల్లో పాఠశాలకు చెందిన మైతిలి, రిధిశ్రీ అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. తమ క్రీడా నైపుణ్యంతో అందరి ప్రశంసలు అందుకున్న ఈ విద్యార్థినులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు.ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు వరంగల్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో మైతిలి, రిధిశ్రీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బి. హరిచరణ్ రావు విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించి, రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. వారికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బి. హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మోనిక రావు, రజిత రావు, అజిత రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన సర్పంచ్ కట్ట రాజేందర్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో 5వ విడత సామాజిక తనిఖీలో భాగంగా సర్పంచ్ కట్ట రాజేందర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ఉపాధి హామీ పనులను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు,నూతన పింఛన్దారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిటింగ్ బృందం, ఏపీఎం,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అమీనాబాద్‌లో షేక్ సమీనా ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం

- పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

అమీనాబాద్‌లో షేక్ సమీనా కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొని, లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేద, నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అర్హులైన పేదలకు సొంత ఇళ్లు కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, కౌన్సిలర్లు బొల్లరపు స్వప్న గిరిధర్, దయాల చంద్రకళ శంకర్, అరవ లక్ష్మి మ్మ, దుమాల రాజ్ కుమార్, ఖాజా కమలుద్దీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పైల్స్ ప్రారంభ దశలోనే గుర్తిస్తే మందులతోనే చికిత్స..

. కరీంనగర్లో అత్యాధునిక లేజర్ ట్రీట్‌మెంట్. మెడికవర్‌లో వారం పాటు పైల్స్‌కు ఉచిత కన్సల్టేషన్.

కరీంనగర్, ప్రభాతవార్త

:పైల్స్ సమస్యను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే చాలా సందర్భాల్లో శస్త్రచికిత్స అవసరం లేకుండానే నియంత్రించవచ్చని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్యులు తెలిపారు. అవసరాన్ని బట్టి అత్యాధునిక లేజర్ చికిత్సా విధానాలు, శస్త్రచికిత్స మెడికవర్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. లేజర్ చికిత్స చేసుకుంటే రెండో రోజే డిశ్చార్జ్ అయి యథావిధిగా పనులు చేసుకోవచ్చని తెలిపారు. శుక్రవారం వరల్డ్ పైల్స్ డే సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్ మాట్లాడారు. పైల్స్‌దేను సందర్భంగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో వారం రోజుల పాటు ఉచిత కన్సల్టేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మలద్వారం వద్ద ఎలాంటి సమస్య ఉన్నా మొహమాటం లేకుండా వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా టాయిలెట్‌లో సెల్‌ఫోన్ వాడకం మానేయాలని తెలిపారు. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల పైల్స్ వచ్చే ప్రమాదం ఉందని వెల్లడించారు. మల విసర్జనలో రక్తస్రావం, నొప్పి, మంట, దురద, వాపు, గడ్డలు ఏర్పడటం పైల్స్ లక్షణాలని తెలిపారు. సమస్య కనిపిస్తే మసాలా తిన్నానని, అల్కాహాల్ తాగడం వల్ల వచ్చిందని



భ్రమ పడకుండా... స్వయంగా వైద్యం చేసుకోకుండా వైద్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. పైల్స్ రావడానికి ముఖ్యంగా మలబద్ధకం, ఆహారంలో పీచు పదార్థాలు తక్కువగా తీసుకోవడం, తగినంత నీరు తాగకపోవడం, శారీరక శ్రమ తగ్గడం ప్రధాన కారణాలని వివరించారు. రోగి పరిస్థితి, వ్యాధి తీవ్రతను బట్టి చికిత్స అందిస్తామని, ప్రారంభ దశలో మందులు, ఆహార నియమాలు, జీవనశైలి మార్పులతో సమస్యను నియంత్రించవచ్చని తెలిపారు. ఆహారపు అలవాట్ల మార్పు, తగినంత నీరు తీసుకోవడం, వ్యాయామం చేయడం వల్ల పైల్స్ సమస్యకు దూరంగా ఉండవచ్చన్నారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, మెడికల్ హెడ్ డాక్టర్ ప్రియాంక, ఆర్ ఎంవో డాక్టర్ నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి మళ్లీ పట్టాలెక్కాలంటే బీఆర్ఎస్ రావాలి

.ఫోర్ వీలర్స్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గంగుల. మూడు అసోసియేషన్లకు రూ.30 లక్షలు, ప్రహరీ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు మంజూరు

.రెండేళ్లలోపు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి కానుంది.

కరీంనగర్, ప్రభాతవార్త :

కరీంనగర్ నగరం మళ్లీ అభివృద్ధి పథంలో పయనించాలంటే రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, భవిష్యత్తులోనూ నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి కరీంనగర్‌ను హైదరాబాద్ తర్వాత అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఐటీ టవర్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఫోర్ వీలర్స్ అసోసియేషన్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అసోసియేషన్ నిర్వాహకులు స్వాగతం పలికారు. టపాసులు పేల్చి, ఆనందోత్సాహాల మధ్య సంబరాలు నిర్వహించారు. అనంతరం గంగుల కమలాకర్ రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు, నిర్వాహకులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.అసోసియేషన్ భవన నిర్మాణానికి గతంలోనే తన వంతుగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు గంగుల గుర్తుచేశారు. సంఘం సభ్యుల సౌకర్యార్థం వేసవిని దృష్టిలో ఉంచుకుని త్వరలోనే భవనంలో ఏసీలు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సమావేశాలు, ఇతర కార్యక్రమాలు లేని సమయాల్లో భవనాన్ని సామాన్య ప్రజల శుభకార్యాలకు తక్కువ అద్దెకు కేటాయించాలని సూచించారు. దీని ద్వారా సంఘానికి కొంత ఆదాయం సమకూరడంతో పాటు భవన నిర్వహణకు ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందని అన్నారు. సంఘాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు...గత పదేళ్లలో నగర రూపురేఖలు



మార్చాం..గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కరీంనగర్ నగర రూపురేఖలు మార్చేలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గంగుల కమలాకర్ వివరించారు. నగరంలో విశాలమైన రహదారుల నిర్మాణం, ఐటీ టవర్, మానేరు రివర్ ఫ్రంట్, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం వంటి అనేక ప్రతిష్టాత్మక పనులను చేపట్టి కరీంనగర్‌ను అభివృద్ధి దిశగా తీసుకెళ్లామని తెలిపారు. అప్పట్లో నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు.అయితే ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నగర అభివృద్ధి కుంటుపడిందని, పలు ప్రాంతాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు వీధిలైట్ల సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు. నగరంలో గతంలో ప్రారంభించిన పలు అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే నిలిచిపోయిన పనులన్నింటినీ రాకెట్ వేగంతో పూర్తి చేస్తామని చెప్పారు. కరీంనగర్‌ను మరింత సుందరంగా, ఆధునిక సౌకర్యాలతో కూడిన నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు...రెండేళ్లలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి..కరీంనగర్‌లో భక్తుల చిరకాల ఆకాంక్షగా ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాక రెండేళ్లలోపు పూర్తి అవుతుందని తద్వారా నగరంలోని భక్తులకు ఆ స్వామి వారిని దర్శించుకునే భాగ్యం కలుగుతున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రంగా కరీంనగర్ నిలుస్తుందని పేర్కొన్నారు.అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలు

.ఉన్నత స్థితికి ఎదగాలంటే పుస్తక పఠనం ఎంతో అవసరం. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి.

దారం శ్రీనివాస్ రెడ్డి.

కరీంనగర్, ప్రభాత వార్త :

గ్రంథాలయాలు విజ్ఞానానికి ఆలయాలని, జీవితంలో ఉన్నత స్థితికి ఎదగాలంటే నిరంతర పుస్తక పఠనం ఎంతో అవసరమని ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు ముదిగంటి సుధాకర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె. శశిజా దేవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పుస్తకాలు మనిషి జీవితానికి దిశానిర్దేశం చేసే గొప్ప మార్గదర్శకాలన్నారు. పెద్దలు చెప్పినట్లు చినిగిన చొక్కా అయినా తొడుక్కో.. ఒక మంచి పుస్తకం కొనుక్కో అనే మాట పుస్తక పఠనం గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు.



పుస్తకాలు చదవడం వల్ల అజ్ఞానం తొలగిపోయి విజ్ఞానం పెంపొందుతుందని, విజ్ఞానవంతులు జీవితంలో సరైన నిర్ణయాలు తీసుకోగలుగుతారని పేర్కొన్నారు. దొంగలు దోచుకోలేని సంపద విజ్ఞానమని, ఇతరులకు పంచిన కొద్దీ మరింత పెరిగేది జ్ఞానమని వివరించారు .ప్రభుత్వ గ్రంథాలయాల్లో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు సమాజంలో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్న ప్రముఖులందరూ తమ జీవితంలో ఏదో ఒక దశలో గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకున్నవారేనని అన్నారు.జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు మాట్లాడుతూ.. విద్యార్థులు దూరదర్శన్ కార్యక్రమాలు, సినిమాలతో విలువైన సమయాన్ని వృథా చేయకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ పరిశీలన.

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త

;రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను అధికారులు పరిశీలించారు.శుక్రవారం చామన్‌పల్లి, దుబ్బపల్లి, మొగ్దుంపూర్ గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి యం. షర్మిల పర్యటించి పథకానికి సంబంధించి లబ్ధిదారుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను సేకరించి, సంబంధిత సమాచారాన్ని కంప్యూటర్‌లో నమోదు చేసే విధానాన్ని తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్, ఎంపీఓ పి. బాలమణి, సంబంధిత గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సెల్ఫ్ డెస్క్ ఇన్‌చార్జీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' శిబిరాలను ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

.1, 2, 3, 25, 26 డివిజన్లలో భీమా నమోదు శిబిరాల ప్రారంభం

. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని సద్వినియోగం



చేసుకోవాలని పిలుపు.

కరీంనగర్, కార్పొరేషన్, ప్రభాతవార్త

:ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వాలు కుటుంబ జీవిత బీమా' పథకాలను ప్రవేశపెడుతున్నాయని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం నమోదు శిబిరాలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు. శుక్రవారం నగరంలోని 1, 2, 3 డివిజన్లతో పాటు 25, 26 డివిజన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సందర్శించి కార్పొరేటర్లు వైద్యుల అంజన్ కుమార్, గంట శ్రీనివాస్ తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. శిబిరాలకు వచ్చిన స్థానిక ప్రజల నుంచి జీవిత బీమా దరఖాస్తులను మేయర్ స్వయంగా స్వీకరించారు. అనంతరం ఆపరేటర్ల ద్వారా అక్కడికక్కడే ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను చేయించి, లబ్ధిదారులకు రసీదులను అందజేశారు. భీమా నమోదు శిబిరాల వద్ద నగరపాలక సంస్థ ద్వారా చేసిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణలో జాప్యం జరగకుండా... వివరాల సేకరణ, నమోదు ప్రక్రియలో లోటుపాట్లు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని.... సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.మరో వైపు నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ 11,40,41 వ డివిజన్ పరిదిలోని కట్టరాంపూర్ వార్డు కార్యాలయ వద్ద ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా శిబిరాన్ని సందర్శించి... స్థానిక కార్పొరేటర్లు ఆకుల నర్మద నర్సయ్య, రేణుకా శ్రీనివాస్ తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం బీమా దరఖాస్తులను స్వీకరించి... ఆన్ లైన్ నమోదు ప్రక్రియ చేయించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.... 18 నుంచి 59 ఏళ్ల వయసున్న కుటుంబ పెద్ద పేరిట రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ లభిస్తుందని తెలిపారు. దీనికి సంబంధించిన ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ తో మా నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి ఖచ్చితమైన వివరాలను అందించి... 5 లక్షల భీమాను నమోదు చేసుకోవాలని పిలుపు నిచ్చారు. నగరంలోని అర్హులైన ప్రతి కుటుంబం డిసెంబర్ 18 లోపు తమ సమీప వార్డు కార్యాలయాలు, ప్రత్యేక శిబిరాలకు వచ్చి భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేస్కోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన సముదాయ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి భవనాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యొక్క నూతన భవన నిర్మాణం కోసం భూమి పూజ చేసుకొని, భవనం ప్రారంభోత్సవం కూడా చేసుకోవడం హర్షనియమన్నారు. ఈ భవన నిర్మాణం కోసం సహకరించిన దాతలకు పూర్వ విద్యార్థులకు ఈ యొక్క పాఠశాలను ముందుకు తీసుకెళుతున్న ప్రధాన చార్యులకు, ఆచార్యులకు చైర్మెన్ మొలుగు ప్రశాంత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగుతూ మంచి విద్యాభ్యాలు నేర్చుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని అలాగే మిమ్మల్ని చదివిస్తున్నటువంటి మీయొక్క తల్లిదండ్రులకు, విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు



తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, ఒగ్గు రమేష్, పోల్నేని అజయ్ పోలు బిక్షపతి, పోల్నేని వేణుగోపాల్, దిడ్డి రాము, మంద రాజేష్, ఆకుల రాజేందర్ లతో పాటు పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా 19వ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

..డిసెంబర్ 2,3న జమ్మికుంట మండల కేంద్రంలో మహాసభలు..

...జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్.

.జమ్మిక రూరల్ ప్రభాతవార్త;

:భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 2, 3 తేదీల్లో జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించనున్న కరీంనగర్ జిల్లా 19వ మహాసభల కరపత్రాన్ని జమ్మికుంట వొకేషనల్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. తొలిసారిగా జమ్మికుంట మండల కేంద్రంలో నిర్వహించనున్న ఈ మహాసభలను విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన ఘనత ఎస్ఎఫ్ఐకి ఉందని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, భవిష్యత్తులో చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణకు జమ్మికుంట వేదిక కాబోతుందని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో



కొట్టుమిట్టాడుతోందని, రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రి లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పేరుకుపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కొత్త చట్టాలు, విధానాల పేరుతో విద్యార్థుల్లో ఆందోళన నెలకొంటోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లా 19వ మహాసభల్లో విద్యారంగ సమస్యలపై సమగ్రంగా చర్చించి, వాటి పరిష్కారం కోసం భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. కావున విద్యార్థులు, యువత, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధిక్, అనిల్, నాయకులు మహేష్, అక్షయ్, అలీ, మహేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందకుంటలో రైతులకు ప్రొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ

ఇల్లందకుంట ప్రభాతవార్త



ఇల్లందకుంట మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ ఆధ్వర్యంలో రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఎలినో కారణంగా ముఖ్యంగా వరికి బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వగలరని అందులో భాగంగా నూనె గింజలు, పప్పు దినుసులు పంటలను రైతులు వేసుకోవాలన్నారు ప్రొద్దతిరుగుడు సబ్సిడీ విత్తనాలు ఎకరానికి రెండున్నరకిలో చొప్పున 60 ఎకరాలకు అందుబాటులో ఉన్నాయన్నారు అలాగే జమ్మికుంట రైతు ఆగ్రోస్ కొత్తపల్లి నందు శనిగలు పెసర్లు,మినుములు , టీఎస్ సీడ్స్ విత్తనాలు అందుబాటులో కలవు రైతులు వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఏవోలతో పాటు రైతులు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ బీమా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి..

...జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్..

.జమ్మిక రూరల్ ప్రభాతవార్త;

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్వర్గీయ మాజీ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న జయంతి సందర్భంగా ఇందిరమ్మ చేయూత ఇందిరమ్మ జీవిత బీమా పథకాలను ప్రారంభించడం జరిగిందనీ ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనీ జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ప్రజలు ఇంటి యజమాని ప్రమాదవశాత్తు ఏదైనా జరగకూడనిది జరిగితే ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు స్కీమును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినదనీ జమ్మికుంట మున్సిపాలిటీ



పరిధిలో ప్రతి వార్డులో వార్డు ఆఫీసర్ల ద్వారా వార్డు కౌన్సిలర్స్ ద్వారా అన్ లైన్ లో నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 17 వార్డ్ లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ వార్డు కౌన్సిలర్ తో కలసి లబ్దిదారులకు చేయూత పింఛన్ పత్రాలు అందజేశారు.

ఇందిరమ్మ ఇళ్లు పేదల ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక.

....కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్..

.జమ్మిక రూరల్ ప్రభాతవార్త;



ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఇళ్లు కట్టుకోవాలనే వారి కలను నెరవేరుస్తున్నామని,ఇళ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అలాంటి ఇంటికలను ఇందిరమ్మ ఇంటి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం రోజున జమ్మికుంట మున్సిపల్ పరిధి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు,నూతన ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.ఎన్నేళ్ల నుంచో సొంతిల్లు కట్టుకోవాలని కోరిక ఉండేదని ఆ కోరిక కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రణవ్ నెరవేర్చారని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలి

చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న విజ్ఞప్తి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జియో ట్యాగింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదై 50 ఏళ్ల దాటిన అర్హులైన చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెన్షన్ మంజూరు చేయాలని బీసీ జేఏసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న కోరారు. శుక్రవారం పట్టణంలోని పద్మాలయ క్లాత్ స్టోర్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... గతంలో ఇచ్చిన చేనేత రుణాలను ప్రస్తుత ప్రభుత్వం మాఫీ చేయడాన్ని అభినందిస్తూనే, సహకార సంఘాల బలోపేతానికి నూలు (యారన్) సబ్సిడీని మంజూరు



చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, ఉపాధ్యక్షులు మామునూరి ప్రవీణ్ కుమార్, కొలిపాక క్రాంతి కుమార్, తాటిపాముల కనకయ్య, మంచికట్ల విజయకుమార్, ఆళ్ల కేశవులు, రాజన్న, సంతోష్, బాబర్, ప్రజా సంఘాల నాయకులు తునికి సమ్మయ్య, గరు బుచ్చయ్య, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమాను వినియోగించుకోవాలి

చైర్ పర్సన్ సుహాసిని

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త

:ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని వినియోగించుకోవాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు.శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని వార్డు సభలలో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన ఇంటి పెద్దకు 5 లక్షల బీమాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అర్హులైన ప్రజలంతా మున్సిపల్



ఆధ్వర్యంలో జరుగుతున్న వార్డు సభలలో వారి వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి కిషన్, కౌన్సిలర్లు, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఎస్ఐ కిరణ్, శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే హుజురాబాద్ మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ జీవిత బీమా నమోదు కోసం గ్రామాలలో అధికారులు ప్రజల వివరాలను నమోదు చేసుకున్నారని హుజురాబాద్ ఎంపీడీవో తూర్పాటి సునీత తెలిపారు.

వివాహ వేడుకలకు హాజరై ఎమ్మెల్యే

.వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో నీ శివాలయం పూజారి కృత్తివెంటి సుబ్రహ్మణ్య శర్మ కుమార్తె వివాహం శుక్రవారం జరుగగా స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు .అదేవిధంగా కోర్కల్ గ్రామములో బండి సమ్మయ్య కుమారుని వివాహానికి,మండలములోని చల్లూరు స్వర్ణలత గార్డెన్ లో స్వర్గీయ బండారి శ్రీనివాస్ కుమార్తె వివాహా లకు ఎమ్మెల్యే హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బి ఆర్ ఎస్ నేతలు పాల్గొన్నారు.

పెద్దపల్లి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

పట్టణ అభివృద్ధికి రూ.30 లక్షలు.. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు
03వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన..
మండల సమావేశంలో పలు అంశాలపై దిశానిర్దేశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 03వ వార్డులో డీఎంఎఫ్టీ నిధుల ద్వారా రూ.30 లక్షలతో గౌరెడ్డిపేట బీటీ రోడ్డు నుంచి శాంతినగర్ బ్రిడ్జి వైపు నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పెద్దపల్లి మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని, ఎల్నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులపై ముందుగానే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యాసంగిలో తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులను పరిగణనలోకి తీసుకొని వ్యవసాయ అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని, గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి రైతులకు అనువైన పంటల ఎంపిక, సాగు విధానాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులతో సమావేశాలు నిర్వహించి ఆరుతడి పంటల ప్రయోజనాలను వివరించాలని, వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి అవసరమైన సమాచారం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సర్పంచులు కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ధాన్యం తూకంలో నిబంధనలు పాటిస్తూ 41 కిలోలకు మించి తూకం వేయరాదని, రైతుల నుంచి అదనపు ధాన్యం తీసుకోకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సొంత ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులకు దశలవారీగా ఇళ్ల మంజూరు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించి నిజమైన అర్హులకు పథకం ప్రయోజనం అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, రహదారులు, తాగునీరు, పారిశుద్ధం వంటి మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని, వ్యవసాయ రంగ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, తహసీల్దార్ దండిగా రాజయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీఓ కె. శ్రీనివాస్, కౌన్సిలర్లు గుజ్జుల కుమార్, కొమ్ము సుధాకర్, మొల్మూరి కమల్, దొడ్డుపల్లి జగదీష్, సింగిల్ విండో చైర్మన్లు, ముత్యాల నరేష్, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పూదరి, అక్కేపల్లి క్రాంతికుమార్, మహేందర్, పూరెల్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

క్రీడల్లో రాణించే విద్యార్థులను ప్రోత్సహిస్తాం..
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు..
ఘనంగా ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్14 బాలబాలికల ఎస్జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలను ఎమ్మెల్యే విజయ రమణా రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతోపాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణకు, పట్టుదలకు దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని, వారికి తగిన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రాణిస్తారని పేర్కొన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లుగా నిలుస్తోందని, ఇక్కడ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. సుల్తానా బాద్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తూ, పోటీల నిర్వహణకు సహాయ సహకారాలు అందిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, కరీంనగర్ ఎస్జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్, పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, తుల శోభారాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి రమేష్, పేట రాష్ట్ర బాధ్యులు కొమురోజు శ్రీనివాస్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, చింతల రాజు, కుమార్ కిషోర్, అంతర్జాతీయ ఖోఖో క్రీడాకారుడు గెల్లు మధుకర్, పీడీలు రవి, ప్రసాద్, శ్రీనివాస్, వెంకటేష్, ప్రణయ్, విష్ణు, రేణుక, భాజాబీ, సరస్వతి, శ్రీలక్ష్మి, సంపత్, కల్వల వెంకటేష్, అజ్జు, సత్యం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లిని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,
5, 24వ వార్డుల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణాన్ని స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దేందుకు ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య కోరారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్లో భాగంగా శుక్రవారం 5, 24వ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు గుజ్జుల కుమార్, కొట్టె స్వరూప సదానందంతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని 36 వార్డుల్లో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. సీసీ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు అవసరమైన చోట అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు చేపడతామని చెప్పారు. 5వ వార్డులో పలు చోట్ల సీసీ డ్రైనేజీల అవసరం ఉందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రజలు మురికి కాలువల్లో, రోడ్లపై చెత్త వేయకుండా, విజిల్ వేస్తూ వచ్చే మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. అనంతరం 24వ వార్డులో కౌన్సిలర్ కొట్టె స్వరూప సదానందంతో కలిసి పర్యటించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు అరవింద్, ప్రవీణ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవాన్లు కరుణాకర్, జయరాజ్, ఎలక్ట్రీషియన్ అశోక్, వాటర్ సప్లై లైన్మెన్లు శ్రీనివాస్, సంజీవ్, నాయకులు పిడుగు సంపత్, బండ లింగారావు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



మల్యాల వాసికి అంతర్జాతీయ గౌరవ డాక్టరేట్

సమాజ సేవకు జర్మనీ యూనివర్సిటీ గుర్తింపు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పేదలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల గ్రామానికి చెందిన కల్లెపెల్లి విజయ సాగర్కు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం దక్కింది. ఆయన సేవలను గుర్తించిన జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ను అందించింది. ఇటీవల మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన విజయ సాగర్, గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఆలయ ఫౌండేషన్ ద్వారా పేదలకు గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, ఈసీజీ, రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. నేత్రదానం, రక్తదాన శిబిరాలతో పాటు కృత్రిమ కాళ్ల తొడుగులు, మందుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు సహాయం అందించారు. ఈ సేవలకు గుర్తింపుగా హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ ప్రగతి ఫౌండేషన్ నిర్వహించిన వేడుకలో ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, రానున్న రోజుల్లో ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తరిస్తానని ఆయన తెలిపారు. తన ప్రయాణంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో ఎం. దైవజ్ఞ శర్మ, సినీ నటుడు దొరైస్వామి, వేములవాడ రాజకుమార్, టీవీ వ్యాఖ్యాత శిల్పిక, మహిళా సేవా సమితి అధ్యక్షురాలు జ్యోతి, మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రన్ పాల్గొన్నారు.

నేత్రదాత ఎల్లయ్య సంస్మరణ సభ..

కుటుంబ సభ్యులకు ఘన సన్మానం

ఓదెల, ప్రభాతవార్త :ఓదెల మండల కేంద్రానికి చెందిన నేత్రదాత గడి గొప్పుల ఎల్లయ్య సంస్మరణ సభను శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీరదానాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దానాలపై ఉన్న అపోహలను తొలగించి, మరణానంతరం ఇతరులకు జీవితాల్లో వెలుగులు నింపేలా అవయవదానం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన భార్య రాజేశ్వరి, కుమారుడు సంతోష్, కోడలు కవిత, మనుమడు విశాల్, మనుమరాలు హాసినికి సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్రమౌళి, జిల్లా అధ్యక్షులు రాజమౌళి, ఓదెల ప్రతినిధులు డాక్టర్ వేణు, క్యాతం మల్లేశం, అల్లం సతీష్, మేరుగు సారంగం, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, సంతోష్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపేలా నేత్రదానం చేసిన ఎల్లయ్య కుటుంబం సమాజానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు కొనియాడారు.



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి మరింత శక్తి కలిగించు అంజన్నా

కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి పాటుపడతాం
ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం
కొండగట్టులో అంజన్న నిజ స్వరూపాన్ని దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి అడ్లూరి



మల్యాల, ప్రభాతవార్త: తెలంగాణకే తలమానికమైన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి నిజ రూపాన్ని దర్శించుకోవడం తమ పూర్వజన్మ సుకృతమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు, శుక్రవారం జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ స్వామివారి చందన తొలగింపు అనంతరం మొట్టమొదటిసారిగా నిజరూప స్వరూప దర్శనాన్ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం వారు ఆలయంలో శ్రీ స్వామివారి అసలు రూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజల అనంతరం, మీడియాతో మాట్లాడుతూ, 60 ఏళ్లకోసారి చందనం తొలగింపు మహోత్సవం తర్వాత మొదటిసారిగా స్వామివారి దర్శనం చేసుకోవడం తమ అదృష్టమని, రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత శక్తినిచ్చి రాష్ట్రం సుభిక్షం తో అన్ని రంగాలలో అభివృద్ధి హరిచేందుకు సీఎం కు మరింత శక్తి సామర్థ్యాలు కలిగించాలని కోరుతూ శ్రీ స్వామివారిని వేడుకున్నట్లు స్పీకర్ తెలిపారు, రాష్ట్రంలో ఆర్థిక లోటు కరువు పరిస్థితులను అధిగమించేందుకు సీఎం రేవంత్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు, ప్రభుత్వ అందజేసే సూచనలను ప్రజలు పాటించాలని, కొండగట్టు ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సత్యం, మంత్రి లక్ష్మణ్ కుమార్ సూచనలతో సీఎం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి నిధుల మంజూరు కి కృషి చేస్తామన్నారు, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వంలో ఆర్థిక లోటును అధిగమిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న అనేక ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి వందలాది కోట్ల రూపాయలను విడుదల చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, త్వరలో కొండగట్టు అంజన్న ఆలయాన్ని కూడా అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు, కొండగట్టు అంజన్న నిజ స్వరూపాన్ని దర్శనం చేసుకునే భాగ్యం లభించడం ఎంతో అదృష్టమని అన్నారు, తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగించేందుకు స్వామి వారి సంపూర్ణ ఆశీస్సులు మద్దతు ప్రజా ప్రభుత్వానికి అందించాలని శ్రీ స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు, కాగా నిజరూప దర్శనం చేసుకున్న స్పీకర్, మంత్రి కి ఆలయ అధికారులు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని అందించగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి శ్రీ స్వామివారి ఆశీస్సులతో సత్కరించారు, అంతకుముందు స్పీకర్ ,మంత్రి రాక సందర్భంగా పోలీసు గౌరవ వందనం నిర్వహించారు, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పీకర్ కొండగట్టు చేరుకోగానే పూల మొక్క అందించి స్వాగతించారు, కార్యక్రమంలో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, కలెక్టర్ సత్య ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లాఎస్పీ అశోక్ కుమార్, ఆలయ ఈవో అంజన రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తోపాటు మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు సర్పంచులు పాల్గొన్నారు,



ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం సద్వినియోగం చేసుకోవాలి

గుడి పేట సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి

మల్యాల, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల కు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం ను సద్వినియోగం చేసుకోవాలని గుడిపేట సర్పంచ్ ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి కోరారు, శుక్రవారం మల్యాల మండలం గుడి పేట గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇన్సూరెన్స్ పథ్నక ను సర్పంచ్ ప్రారంభించారు, ఈ ప్రత్యేకించి ఏర్పాటు చేసిన కౌంటర్ లో గ్రామానికి చెందిన19 నుండి 59 సంవత్సరాలలోపు గల కుటుంబ యజమానులు 70 మంది తమ వయస్సు, ఆధార్, రేషన్ కార్డు ధృవీకరణ పత్రాలతో కుటుంబ భీమా పథకంలో నమోదు చేసుకున్నారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత నరేష్, మాజీ ఉపసర్పంచ్ లావణ్య తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు,

బిఆర్ఎస్ నేతల పరామర్శ

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ తండ్రి మరణించగా శుక్రవారం చొప్పదండి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరేళ్లి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ చీకట్ల రాజశేఖర్, మాచర్ల వినయ్ కుమార్, పెద్దెల్లి అనిల్ తో పాటు పలువురు పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు.



ఇందిరమ్మ బీమాకై దరఖాస్తు చేసుకోండి

మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించినందున, వార్డుల వారీగా ప్రజల దరఖాస్తు చేసుకోవాలని చెప్పారండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, కమిషనర్ కీర్తి నాగరాజులు కోరారు. ఈ మేరకు శుక్రవారం చొప్పదండి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో దరఖాస్తుల స్వీకరణకు సంబంధించిన సిబ్బందిని ఏర్పాటు చేసి స్వీకరణ పనులను ప్రారంభించారు. పట్టణంలో 1,7,8,10 వార్డులకు సంబంధించిన ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని, 2వ వార్డు ప్రజలు మార్కెట్ రోడ్డు లోని కొల్లూరి ఆనందం ఇంటి వద్ద దరఖాస్తు చేసుకోవాలని, 3వ వార్డు ప్రజలు బాలాజీ నగర్ అసోసియేషన్ లో ఏర్పాటుచేసిన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి, 4వ వార్డు ప్రజలు సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. 5వ వార్డు ప్రజలు ఇందిరా నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలి. 6, 9 వార్డు ప్రజలు సి ఎస్ ఐ చర్చి వద్ద ఏర్పాటు చేసిన సెంటర్లు దరఖాస్తు చేసుకోవాలి. 11, 14 వార్డుల ప్రజలు గౌడ సంఘంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలి. 12, 13 వార్డుల ప్రజలు రామాలయంలో ఏర్పాటు చేసిన సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని చైర్ పర్సన్ సరిత కోరారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఇంటిలో యజమానికి భీమ సౌకర్యం కల్పించడం జరుగుతుందని 60 సంవత్సరాల లోపు కలిగిన వారు వారి కుటుంబ పెద్దగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తెల్ల రేషన్ కార్డ్, కుటుంబంలోని కుటుంబంలోని అందరి ఆధార్ కార్డులు తీసుకొని వచ్చి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి, అంజయ్య, రవీందర్, లలిత, రాజయ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.



చొప్పదండి వార్త



ఇందిరమ్మ జీవిత బీమా నిరుపేద కుటుంబాలకు శ్రీరామరక్ష

జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్



మల్యాల, ప్రభాతవార్త: రాష్ట్రం ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం శ్రీరామ రక్ష లాంటిదని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్ అన్నారు, శుక్రవారం ఆయన" ప్రభాతవార్త"తో మాట్లాడుతూ, కుటుంబ పోషించే ప్రధాన వ్యక్తి చనిపోయినప్పుడు వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇన్సూరెన్స్ వల్ల ఆర్థిక ధీమా కలుగుతుందని,18 59 ఏళ్ళ వయసుగల కుటుంబం పోషించే వ్యక్తులు తమ ఆధార్ కార్డులో పేర్కొన్న వయస్సు, ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు ఆధారంగా ఈ పథకంలో నమోదు చేసుకోవాలన్నారు, ఈ పథకంలో నమోదు చేసేందుకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఐదు లక్షల ఇన్సూరెన్స్ పొందుటకు గ్రామల్లో ఏర్పాటు చేసే కౌంటరు వద్దకు వెళ్లి తగిన ఆధారాలతో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు, నిరుపేదల కుటుంబాలు ఆర్థికంగా చితికి పోకుండా, దూర దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, ఇందిరమ్మ జీవిత బీమా పథకంలో నమోదుకు అర్హతగల వారందరిని గుర్తించి వారికి అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ శ్రేణులు సహాయపడతారని కూడా ఆయన తెలిపారు,



మాకు చలిగా ఉంది.. మాకు ఎండ కావాలి

సూర్య కిరణాల కోసం పక్షుల ఎదురు చూపులు..!

మూడు రోజులుగా తుఫాను కారణంగా వాతావరణం లో వచ్చిన మార్పులతో మబ్బులు కమ్మి ఈదర గాలులతో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరిగింది, దీంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండ రాక ప్రజలు చలి గుప్పిట్లో అవస్థలు పడుతున్నారు,ఇది కేవలం మనుషులకే కాదు పక్షులు సైతం పెరిగిన చలి తీవ్రత తట్టుకోవడానికి వేడి కోసం వెతుకుతున్నాయి, మల్యాల మార్కెట్ యార్డ్ సమీపంలో శుక్రవారం ఆకాశంలో సూర్యుడి కిరణాల కోసం ఎండిపోయిన చెట్టు కొమ్మలపై ఊర పిచ్చుకలు గుంపుగా వచ్చి నిరీక్షిస్తున్న అరుదైన చిత్రం ఇది,!

ప్రభాతవార్త/ మల్యాల

రాజన్న ఆలయ అభివృద్ధి శృంగేరి పీఠం మార్గదర్శకత్వంలోనే

..విమర్శలకు సమాధానం చెప్పడం కాదు.. భక్తులకు వాస్తవాలు వివరించడమే మా బాధ్యత

.అవసరమైతే పది మెట్లు దిగుతాం.. ఆలయ అభివృద్ధే మా లక్ష్యం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

.వేములవాడ ప్రభాతవార్త:

దక్షిణ కాశీ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి పనులు శృంగేరి పీఠాధిపతుల సూచనలు, ఆగమ శాస్త్ర నిబంధనల మేరకే చేపడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో ఎవరి వ్యక్తిగత నిర్ణయాలకు తావులేదని, శృంగేరి జగద్గురువుల అనుమతులు, మార్గదర్శకత్వమే తమకు ప్రధానమని తెలిపారు.ఆలయ ప్రాచీనత, పవిత్రత, ఆధ్యాత్మిక విశిష్టతకు ఎలాంటి భంగం కలగకుండా సుమారు రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. నూతన విమాన గోపుర నిర్మాణానికి శృంగేరి పీఠం అనుమతి పొందడంతో పాటు, నవంబర్ 1న శాస్త్రోక్తంగా కళావకర్షణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరమే పనులు ప్రారంభించామని



వివరించారు. ప్రధాన ఆలయంలో నిత్య పూజలు యథావిధిగా కొనసాగుతున్నాయని, భక్తుల కోసం భీమేశ్వర ఆలయంలో ప్రత్యామ్నాయ దర్శనాలు, కోడె మొక్కులు, అభిషేకాలు, ఇతర ఆర్జిత సేవలు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు .ఆలయ అభివృద్ధిపై కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని, అనుమానాలుంటే నేరుగా అడిగి తెలుసుకోవాలని సూచించారు. విమర్శలకు విమర్శలతో సమాధానం చెప్పడం తమ ఉద్దేశం కాదని, వాస్తవాలను వివరించడమే బాధ్యతని అన్నారు. అవసరమైతే రాజన్న ఆలయ అభివృద్ధి కోసం పది మెట్లు దిగడానికైనా సిద్ధమని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయానికి రూ.500 కోట్లు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆది శ్రీనివాస్ విమర్శించారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి రూ. 2 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష యమని స్పష్టం చేశారు.

బూరుగు పల్లి లో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకం బూరుగు పల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య, వార్డు సభ్యులు అతికం రాజశేఖర్ గౌడ్, కొలుపుల మల్లేశం, కల్లేపల్లి మమత,కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే

బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లో బి ఆర్ ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం అని ఆయన అన్నారు. వచ్చేది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అని కే సి ఆర్ భారీ ప్రజా మద్దతు తో ముఖ్యమంత్రి అవుతారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ భీమా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ భీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి అని సెస్ డైరెక్టర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కోట్టేపల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

బండపల్లిలో ఇందిరమ్మ జీవిత బీమా ప్రారంభం

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ జీవిత బీమా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి కటకం మల్లేశం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు కుటుంబ సభ్యులు ఇందిరమ్మ జీవిత బీమా కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో పేర్లను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజయ్య. పంచాయతీ కార్యదర్శి పర్శరాములు. వార్డు సభ్యులు లింగంపల్లి బాబు. తిరుపతి. సుమన్. హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

వరద వెళ్లి లో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభం

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని వరద వెళ్లి గ్రామంలో ఇందిరమ్మ బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ చల్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరుణ్,వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు

మల్కాపూర్ కు 37 పెన్షన్లు మంజూరు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని మల్కాపూర్ గ్రామానికి 37 పెన్షన్లు మంజూరు చేసినందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు గ్రామ సర్పంచ్ మడ్లపల్లి తులసి గంగయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అన్ని రకాల కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

నిరుపేదలకు వరం ఇందిరమ్మ జీవిత బీమా పథకం

చందుర్తి :ప్రభాతవార్త



ఇందిరమ్మ జీవిత బీమా పథకం నిరుపేదలకు వరం లాంటిదని చందుర్తి మండలం సనుగుల గ్రామ సర్పంచి బొడిగె లావణ్య అనిల్ గౌడ్.సనుగుల సింగిల్ విండో చైర్మన్ ఎగోలపు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సనుగుల గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిన ఇందిరమ్మ బీమా పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు. వార్డు సభ్యులు. పంచాయతీ కార్యదర్శి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాతో రూ.5 లక్షల ఆర్థిక భరోసా.

.వేములవాడ ప్రభాతవార్త



:కుటుంబ పెద్ద అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అందించి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లక్ష యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని 4వ వార్డులో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించి పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 18 నుంచి 59 ఏళ్ల వయసు వారు ఈ పథకానికి అర్హులని, కుటుంబంలో ఒకరిని ప్రధాన బీమా సభ్యుడిగా ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్, రేషన్ కార్డు, మొబైల్ నంబర్‌తో ప్రత్యేక నమోదు కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో డిసెంబర్ 19 వరకు ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యులు, నామినీ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, ఆర్డీవో కుమారి, డీఆర్డీవో లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ లోకేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ భీమా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దయ్యాల రాజశేఖర్



బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఇందిరమ్మ భీమా పథకాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి అని పిలుపునిచ్చారు.

ఆర్ ఎల్ సి సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ ఒప్పందాలను వెంటనే సర్కులర్ జారీ చేయాలి

ప్రభుత్వ నుండి రావాల్సిన 60 వేల కోట్ల రూ,,లు వెంటనే చెల్లించాలి ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

రామగిరి ప్రభాతవార్త

ఆర్ ఎల్ సి సమక్షంలో జరిగిన అగ్రిమెంట్ ఒప్పందాలను వెంటనే సర్కిల్ జారీ చేయాలని, ప్రభుత్వం నుండి రావాల్సిన 60 వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శుక్రవారం రామగుండం ఆర్ జి త్రీ ఓసిపి టు, ఏ ఎల్ పి లో జరిగిన గేట్ మీటింగ్ కు వాసిరెడ్డి సీతారామయ్య తో పాటు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వైవి రావు, బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్సి రెడ్డి తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై.మాట్లాడారు.మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి 100!! అన్ఫిట్ చేయాలి, మెడికల్ అన్ఫిట్ అయిన డిపెండెంట్



వారసులకు మెడికల్ ఫిట్ అయి ఉన్నవారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలనిడిమాండ్ చేశారు. ఫిట్ సెక్రటరీ సురేష్ నాన్ ఆపరేషన్ సెక్రెటరీ పోశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిహెచ్ పి పిట్ సెక్రటరీ గంధం శ్రీనివాస్ షిఫ్ట్ సెక్రటరీలు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

రీజినల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించిన పర్సనల్ విభాగాధిపతి ఎండి.ఆసిఫ్

రామగిరి ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా పర్సనల్ విభాగాధిపతి ఎండి.ఆసిఫ్ అన్నారు.శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు అర్జీ త్రీ, ఏపీఏ, భూపాలపల్లి ఏరియాల క్రీడాకారులకు నిర్వహించిన, రీజినల్ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా గెలుపు కోసం మరింత పట్టుదలతో కృషి చేయాలని



క్రీడాకారులకు సూచించారు. క్రీడలు ఉద్యోగుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని తెలిపారు.విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను కనబరచడం అభినందనీయమని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పరిపూర్ణ చారి, కె.నరసింహ చారి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులకు నష్టం

ముత్తారం సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి

10 రోజులైనా ప్రారంభంకాని తూకాల ప్రక్రియ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలో ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులకు నష్టం జరుగుతుందని సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 10 రోజులు గడుస్తున్నా రైతుల ధాన్యం తూకం వేయడం లేదన్నారు. సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను హడావుడిగా ప్రారంభించినప్పటికీ ఇప్పటివరకు ఏ కేంద్రంలోనూ తూకాలు మొదలుపెట్టలేదని అన్నారు. దీంతో రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుంటున్నారని, ఫలితంగా మద్దతు ధరతో పాటు బోనస్ కూడా కోల్పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే రైతుబంధు



విషయంలో రైతులను నిరాశపరిచిందని, ఎరువుల దుకాణాల్లో బస్తాల పంపిణీలోనూ వివక్ష చూపడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఎన్నో కష్టాలు ఎదుర్కొని పంట పండించిన రైతులకు ధాన్యం కొనుగోలు సమయంలోనూ ఇబ్బందులు తప్పడం లేదన్నారు. దీనికి తోడు విద్యుత్ కోతలతో సాగు సమయంలో రైతులు తీవ్ర అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వ కేంద్రాల్లో ధాన్యం తూకం జరగక ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించాల్సి రావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వరి ధాన్యాన్ని సకాలంలో తూకం వేయించి, మద్దతు ధరతో పాటు బోనస్ అందించాలని డిమాండ్ చేశారు.

సైకిల్ రేస్ లో 58 ఏళ్ల బుగ్గాజీ విజేత

మూడు కిలోమీటర్ల సైకిల్ రేసులో ప్రథమ స్థానం కంపెనీ స్థాయి పోటీలకు అర్హత

రామగిరి ప్రభాతవార్త

రామగుండం ఆర్ జి త్రీ ఏరియా సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ జి3 మరియు భూపాలపల్లి రీజినల్ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భాగంగా నిర్వహించిన మూడు కిలోమీటర్ల సైకిల్ రేసులో ఆర్ జి3 ఓసీపీ1 సేఫ్టీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన జనరల్ అసిస్టెంట్ కాంటెవాడ బుగ్గాజీ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో భూపాలపల్లి కేటీకే ఓసీ 3 అండర్ మేనేజర్ ఆడెపు రమేష్ తో ఆయన హోరాహోరీగా తలపడి, ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో విజయం సాధించి కంపెనీ స్థాయి



పోటీలకు అర్హత సాధించారు. 58 సంవత్సరాల వయసులోనూ ఏమాత్రం తగ్గని ఉత్సాహంతో, పట్టుదలతో, నిరంతర సాధనతో బుగ్గాజీ సాధించిన ఈ విజయం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ప్రతి ఏటా ఏరియా, రీజినల్ స్థాయి క్రీడా పోటీల్లో విజయాలు సాధిస్తూ వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని నిరూపిస్తున్నారు. ఈ సందర్భంగా బుగ్గాజీని పలువురు అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు రాబోయే కంపెనీ స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో విజయం సాధించి ఆర్ జి త్రీ ఏరియాకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమలను ప్రజలు ఉపయోగించుకోవాలి

కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు

మంథని రూరల్ ప్రభాతవార్త:

ఖాదీ పరిశ్రమల గ్రామీణ పరిశ్రమల ద్వారా సూక్ష్మ, లఘు, మధ్యతర పరిశ్రమల ఏర్పాటుకు గ్రామీణ ప్రాంత యువతీ, యువకులు ముందుకు వస్తే వారికి సబ్సిడీతోపాటు రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు అన్నారు. పెద్దపల్లి జిల్లా స్థాయి లో మంథని మండలం సూరయ్యపల్లి లో కుమ్మర వృత్తిపై కె.వి.ఐ.సి ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరం శుక్రవారం జరిగిన ముగింపు సమావేశానికి కె వి ఐ సి కోఆర్డినేటర్ సంజీవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాదీ గ్రామీణ పరిశ్రమల ద్వారా వివిధ వృత్తుల కు సబ్సిడీతో రుణ సౌకర్యాలను ఇచ్చి స్వయం ఉపాధికి కృషి చేయడం జరుగుతుందని ఈ అవకాశాల్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. కుమ్మర కులవృత్తి పై పది రోజులపాటు శిక్షణ పొందిన యువతి యువకులు మంచి నైపుణ్యంతో కుల వృత్తి తో చేసే మట్టి పాత్రలను వినియోగించుకొని వివిధ వ్యాధుల నుండి కాపాడుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ అల్యూమినియం పాత్రలతో పలు వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నందున మట్టి పాత్రలను ఉపయోగించి వ్యాధుల నివారణకు ప్రజలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కె. శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆషాడపు లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటికనపల్లి రవీందర్, సూరయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఆర్ల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రేణుక, కుమ్మర కులవృత్తి శిక్షణ దారుడు రాతిపల్లి నాగేష్, రేపాక శంకర్ ,కల్వచర్ల రాజేందర్, రేపాక రాములు , వెంకటేష్, మల్లయ్య, ఇందారపు రాజు ,రవళి, కనకతార , శ్యామల, రాధ, తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



కేశనపల్లిలో భూ రీ సర్వే పనులను పరిశీలించిన ఆర్డీఓ

ముత్తారం, ప్రభాతవార్త



:భూ భారతి రీ సర్వేలో భాగంగా ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే పనులను మంథని ఆర్డీఓ కె. సురేష్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి సర్వే పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు చేపట్టిన సర్వే వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల తహసీల్దార్ ఆంజనేయులు, గిర్దావర్ రాజబాబు, జీపీఓ కర్ణాకర్, సర్వేయర్ల పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు దరియాపూర్ విద్యార్థులు

తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి

జిల్లాస్థాయి పోటీల్లో ఇద్దరు విద్యార్థుల ప్రతి

ముత్తారం, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ముత్తారం మండలం దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్17 విభాగంలో ఇంటర్మీడియట్ విద్యార్థి మణికంఠ, అండర్14 విభాగంలో పదో తరగతి విద్యార్థి మారిశ్రీశాంత్ ఈ అర్హత సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎంఈఓ హరిప్రసాద్, పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి, మండల ఎస్ జీ ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) కార్యదర్శి వెంకటేష్, మండల, జిల్లా పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ విజయం మోడల్ స్కూల్‌తో పాటు ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.

కుటుంబానికి జీవిత బీమా.ఇందిరమ్మ పథకం

సర్పంచ్ లు పల్లె ప్రతిమ, రేండ్ల శారద

రామగిరి ప్రభాతవార్త



కుటుంబానికి భీమా...ఇందిరమ్మ పథకం అని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. శుక్రవారం రామగిరి మండలం రత్నాపూర్, కల్వచర్ల గ్రామ పంచాయితీ కార్యాలయల వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి కుటుంబాలకు అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన కుటుంబాలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు చేరేలా గ్రామపంచాయతీ తరఫున కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గంగుల సంతోష్, ప్రదీప్, వార్డు సభ్యులు కెక్కర్ల ఉషశోక్, కండె లక్ష్మిగట్టయ్య, కండె సాహితిపోషం, బత్తుల రాజమణిరమేష్, జుట్టు యశోదసత్యనారాయణ, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గొల్లపల్లి ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా శ్రీధర్

గతంలో ఇద్దరి మధ్య పోటీ.. ప్రస్తుతం అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక

మండల నూతన కమిటీ ఏర్పాటు.. ఉపసర్పంచుల సమస్యలపై అధికారులకు వినతిపత్రం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల ఉపసర్పంచుల ఫోరం నూతన మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. గతంలో మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్ష పదవికి ఇద్దరు వేర్వేరుగా తమ పేర్లను ప్రకటించుకోవడంతో నెలకొన్న పరిస్థితులకు తెరదించుతూ, మండలంలోని బొంకూర్ గ్రామ ఉపసర్పంచ్ అవునూరి శ్రీధర్‌ను అందరి సమక్షంలో మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు జంపన్న జానీ ఆదేశాల మేరకు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఉపసర్పంచుల సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షులు గా అవునూరి శ్రీధర్,ప్రధాన కార్యదర్శి: జక్కుల తిరుపతి గా ,ఉపాధ్యక్షులు గా గంగాధర్, అశోక్, తిరుపతి,కోశాధికారి గా ఇనగంటి తిరుపతి,సహాయ కార్యదర్శి గా సంగెం రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం నూతన ఫోరం



నాయకులు స్థానిక ఎంపీడీవో, ఎంపీవో అధికారులను కలిసి మండలంలోని ఉపసర్పంచులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి వినతిపత్రం అందజేశారు. డిసెంబర్ 27న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఉపసర్పంచుల మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, ఉపసర్పంచుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో శంకర్రావుపేట ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి, దత్నూర్ ఉపసర్పంచ్ జక్కుల తిరుపతి, గోవిందుపల్లె ఉపసర్పంచ్ అశోక్, అబ్బాపూర్ ఉపసర్పంచ్ తిరుపతితో పాటు వివిధ గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా పేద కుటుంబాలకు ధీమా

మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. శుక్రవారం దేవికొండ గ్రామ సర్పంచ్ నామ సురేందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సమావేశానికి ఎంపీడీఓ ప్రేమ్ సాగర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబంలో ఒకరికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా కల్పించడం పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మండలంలోని దేవికొండ, నరసింహునిపేట, మద్దులపల్లి, రాజారాంపల్లి, శాలపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ కుటుంబ బీమా నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు



ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు బలరాం రెడ్డి, ఇస్లావత్ రమేష్ నాయక్, కాపరవేణి చామంతి, నవీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, సంధి మల్లారెడ్డి, గోగూరి సతీష్ రెడ్డి, శంకరయ్య, తిరుపతి, ఎడ్ల రాజయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని అంగన్వాడీ మూడవ కేంద్రంలో సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి ,ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం చేయించడంతో పాటు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న వయసు నుంచే పిల్లల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడం, పౌష్టికాహారం ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు భోజనపు అనంతలక్ష్మి, చెన్నాడి హరిప్రియ రావు, బొండ్ల పద్మ, ఏఎన్ఎం రజిత, లావణ్య,ఆయాలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి ఏ డి ఇ గా సంపత్ కుమార్ బాధ్యతల స్వీకరణ

వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు కృషి : సంపత్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త:



టీఎస్ఎన్పీడీసీఎల్ పరిపాలన బదిలీలలో భాగంగా గొల్లపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ డి ఇ గా డి. సంపత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏ డి ఇ గా విధులు నిర్వహిస్తున్న పి. వరుణ్ కుమార్ జగిత్యాల సర్కిల్ కార్యాలయానికి ఏ డి ఇ (టెక్నికల్)గా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా గొల్లపల్లి విద్యుత్ శాఖ పరిధిలోని అధికారులు, సిబ్బంది నూతన ఏ డి ఇ డి. సంపత్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలికారు. బదిలీపై వెళ్తున్న పి. వరుణ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా నూతన ఏ డి ఇ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యల పరిష్కారంతో పాటు వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ కొక్కు రాకేష్ కుమార్, ,ఎస్ ఎల్ ఐ వెంకటరమణ,ఎల్ఐ ప్రసాద్, లైన్‌మెన్ గంగారాం,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం ప్రారంభం

అర్హులందరూ ఈ నెల 30లోపు నమోదు చేసుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇంటింటికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని మండలం లోని భీమ్‌రాజుపల్లి గ్రామంలో సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి, ఉపసర్పంచ్ బొమ్మన రాజమ్మ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబానికి ఆధారంగా ఉన్న సంపాదించే వ్యక్తి (18 నుంచి 59 ఏళ్ల వయస్సు) అకాల మరణం చెందితే, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తుందని తెలిపారు. కులగణన సర్వే ఆధారంగా అర్హత కలిగిన వారందరూ ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ప్రత్యేక శిబిరంలో ఆధార్ కార్డు వివరాలతో అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నమోదు చేసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బొమ్మెన కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

ప్రారంభమైన ఇందిరమ్మ కుటుంబ బీమా. దరఖాస్తుల స్వీకరణ



వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ బీమా పథకము రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శి దరఖాస్తుల స్వీకరిస్తారు.అందులో భాగంగా శుక్రవారం మండలంలో నీ 26 గ్రామాల్లో ధారఖాస్తుల స్వీకరణ ప్రారంభం కాగా మండములోని ఘనముక్కుల గ్రామములో మండల ప్రత్యేకాధికారి సల్మాన్ రాజు,మండల అభివృద్ధి అధికారి ఎల్ వెంకటేశ్వర రెడ్డి హాజరై దరఖాస్తుల స్వీకరణ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ గాజుల శంకరయ్య,పంచాయితీ కార్యదర్శి,పంచాయితీ పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా సదుపాయం

కార్మికుల భద్రతకు భరోసా.. సంక్షేమానికి మరో ముందడుగు!



బుగ్గారం ప్రభాతవార్త

బుగ్గారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాయల్ సుందరం సంస్థ ద్వారా వ్యక్తిగత ప్రమాద బీమా సదుపాయం కల్పించడం జరిగింది.గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, గ్రామ పరిశుభ్రత మరియు పారిశుద్ధ్య పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు, వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ - రాజయ్య, ఉపసర్పంచ్ జంగ లావణ్య - శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం.ఏ. అక్బర్, బుగ్గారం మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నగునూరి నర్సా గౌడ్, వార్డు సభ్యులు బెజ్జారపు రాజు, ఆకుల శేఖర్, పోస్టల్ శాఖ తరఫున నాగరాజు మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కాళేశ్వరం లింక్2 ప్రాజెక్టు భూసేకరణపై గ్రామసభ

ల్యాగలమర్రి, దేవికొండ గ్రామాల్లో 58 ఎకరాల విస్తీర్ణంపై సర్వే వివరాల వెల్లడి

పెగడపల్లి, ప్రభాతవార్త:



కాళేశ్వరం లింక్2 ప్రాజెక్టు కింద భూసేకరణకు సంబంధించి శుక్రవారం ల్యాగలమర్రి గ్రామంలో అవార్డు ఎంక్వయిరీ నిర్వహించారు. గతంలో ల్యాగలమర్రి, దేవికొండ గ్రామాలను కలిపి మొత్తం 58 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తి చేయడంతో పాటు గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేలో గుర్తించిన సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణం, సంబంధిత రైతుల వివరాలను గ్రామసభలో వెల్లడించారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా రైతులకు వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ల్యాగలమర్రి, దేవికొండ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, డీఈలు నర్సింగరావు, వెంకటేశం, తహసీల్దార్ సయ్యద్ నిజాముద్దీన్, భూసేకరణ డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐలు శ్రీనివాస్, జమున, భార్గవ్, జూనియర్ అసిస్టెంట్, జీపీఓలు సదుల్లా, నరేష్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన



పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండలం ఆరవెల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం 1 లో చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన చేసి చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారులు ఆరోగ్యంగా ఎదగడానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని, తల్లులు పిల్లల ఆరోగ్యం, పోషణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భవాని లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్ సత్తమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

నేరస్తులకు శిక్షలు పడేలా పటిష్ట దర్యాప్తు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

2026లో 76 కేసుల్లో 112 మందికి శిక్షలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: న్యాయస్థానాల్లో నేరాలు నిరూపితమయ్యేలా ఆధారాలను సమర్థంగా సమర్పించిన పోలీసు, ప్రాసిక్యూషన్ విభాగాల పనితీరును రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రశంసించారు. ఈ ఏడాది కమిషనరేట్ పరిధిలో 76 కాంటెస్టెడ్ కన్విక్షన్ కేసులకు సంబంధించి 112 మంది నిందితులకు వివిధ శిక్షలు ఖరారైనట్లు తెలిపారు. 8 కేసుల్లో 8 మందికి జీవిత ఖైదు, రూ.55,000 జరిమానా, 2 కేసుల్లో 5 మందికి 20 ఏళ్ల జైలు శిక్ష, రూ.21,000 జరిమానా విధించారు. 12 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా ఒక కేసులో ఒకరికి ఖరారు కాగా, 9 కేసుల్లో 10 మందికి పదేళ్ల జైలు శిక్ష, రూ.90,000 జరిమానా విధించారు. అలాగే ఒక కేసులో ఒకరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.5,000 జరిమానా, 5 కేసుల్లో 7 మందికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.84,000 జరిమానా విధించారు. 39 కేసుల్లో 49 మందికి నాలుగేళ్ల లోపు జైలు శిక్షలు, జరిమానాలు ఖరారు కాగా, 11 కేసుల్లో 31 మందికి రూ.1,30,300 జరిమానాతో సరిపెట్టారు. ఈ విధంగా మొత్తం జరిమానా రూ.7,44,500గా నమోదైందని వివరించారు.తీవ్ర నేరాల దర్యాప్తులో ప్రత్యేక శ్రద్ధ అవసరంనేరం చేసిన వారికి చట్టపరంగా శిక్ష పడేలా చూడటం పోలీసుల బాధ్యతని సీపీ స్పష్టం చేశారు. దర్యాప్తు ప్రారంభం నుంచి



శాస్త్రీయ ఆధారాలు సేకరించడం, సాక్ష్యాలను పటిష్టం చేయడం, కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టడం వరకు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, హత్యలు, పోక్సో, ఇతర తీవ్రమైన నేరాల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయస్థానంలో నిరూపించాలన్నారు. నిందితులకు శిక్షలు పడటం ద్వారా బాధితులకు న్యాయం అందడంతో పాటు ప్రజల్లో పోలీసు, న్యాయవ్యవస్థలపై నమ్మకం పెరుగుతుందని తెలిపారు. పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కలిసి పనిచేస్తేనే ఇలాంటి ఫలితాలు సాధ్యమని పేర్కొన్నారు. కీలక కేసుల్లో శిక్షలు పడేందుకు కృషి చేసిన సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ఇదే విధంగా అంకితభావంతో పనిచేయాలని అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు.

పుస్తక పఠనంతో
విజ్ఞానాన్ని పెంచుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు..

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పుస్తక పఠనానికి సమయం కేటాయించి విజ్ఞానాన్ని పెంచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సూచించారు. శుక్రవారం పెద్దపల్లిలో ఆయన అధ్యక్షతన జరిగిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగిం పు సమావేశంలో 6 రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీల్లో పాల్గొన్న పాఠశాల, కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేశా రు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాలో వీడియోలు చూస్తూ సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవాలని, విజ్ఞానం పెంచుకొని పోటీ పరీక్షలకు హాజరై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని సూచించారు. మరో ముఖ్య అతిథి డీఎల్‌పీఓ అధికారి దేవిక మాట్లాడుతూ విజ్ఞానం సముద్రం లాంటిదని, ఎంత తెలుసుకున్నా ఇంకా తెలుసుకోవాల్సింది ఉంటుందని, ఖాళీ సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని అన్నా రు. ఇన్‌చార్జి కార్యదర్శి ఎం. కనకలక్ష్మి మాట్లాడుతూ కేవలం రూ.100 చెల్లించి గ్రంథాలయ సభ్యత్వం పొందవచ్చని, పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదువుకోవచ్చని తెలిపారు. చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు, జిల్లా కలెక్టర్ సహకారంతో రూ.5 కోట్లతో గ్రంథాలయ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో



నిర్మించనున్న 3 అంతస్తుల భవనంలో మహిళలు, పురుషులు, చిన్నపిల్లలు చదువుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. రంగోలి పోటీల్లో గాయత్రీ పాఠశాలకు చెందిన మహాలక్ష్మి, షణ్ముఖ ప్రియకు మొదటి బహుమతి, జిల్లా పరిషత్ హైస్కూల్ పెద్దపల్లికి చెందిన సాయి వీక్షణి, లక్ష్మీ ప్రసన్నకు ద్వితీయ బహుమతి లభించాయి. కన్సొలేషన్ బహుమతులను గాయత్రీ పాఠశాలకు చెందిన సింధు, అమృతకు అందజేశారు. మెహందీ పోటీల్లో గాయత్రీ విద్యాసంస్థలకు చెందిన షబ్నం అంజుమ్‌కు ప్రథమ బహుమతి, రైజింగ్ సన్ పాఠశాలకు చెందిన నాబియాకు ద్వితీయ బహుమతి, ఆయిషా సిద్దిఖీకి కన్సొలేషన్ బహుమతి, గాయత్రీ పాఠశాలకు చెందిన షాన్వికి రెండో కన్సొలేషన్ బహుమతి అందజేశారు. జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ గఫార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీఆర్పీలు బాలసాని వెంకటేష్, శ్రీనివాస్, సుందరగిరి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ గ్రంథపాలకుడు యునుస్ ఖాద్రి, గ్రంథపాలకురాలు బి. కవిత, సిబ్బంది ఫి. స్వరూప, షేర్ ఖాన్, జి. సదానందం, ఆర్. సంపత్, ఎం. సంపత్ కుమార్, కె. శ్రీనివాస్, పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమాతో
ప్రతి కుటుంబానికి భరోసా....

త్వరలో రూ.8.30 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు భూమిపూజ..

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ఆదర్శం..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ జీవిత బీమా పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపుతో ప్రజల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా వినూత్న పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ బీమా పథకం ఆన్‌లైన్ విధానాన్ని విజయరమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి బీమా పథకం పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం అదే వార్డులో లబ్ధిదారుల ఆహ్వానం మేరకు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ బీమా పథకం ద్వారా ఇంటి పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తిస్తుందని, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ కార్డుల విషయంలో ఆశించిన ప్రయోజనం కలగలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రజల అవసరాలకు అనుగుణంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, త్వరలోనే వృద్ధులకు కూడా పెన్షన్లు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రూ.8.30 కోట్ల వ్యయంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి మరో నాలుగైదు రోజుల్లో భూమిపూజ చేయనున్నట్లు ప్రకటించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, కోట్లాది రూపాయలు వెచ్చించి విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, పలువురు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





నిజరూపంతో
సాక్షాత్కరించిన కొండగట్టు అంజన్న

భద్రాద్రి ఆలయం నుండి స్వామి వారికి పట్టు వస్త్రాలు

ఆరు దశాబ్దాల తర్వాత అరుదైన దివ్యదర్శనం

వైభవంగా సుదర్శన చక్రాలు,కలశాలకు కుంభాభిషేకాలు

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం లో చేపట్టిన చందనోత్సవ, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి, ఆరు దశాబ్దాల తర్వాత శ్రీ స్వామివారు నిజస్వరూపం కోసం ఎదురుచూస్తున్న భక్తుల ఎదురు చూపులకు తెరపడింది, శ్రీ స్వామివారి మూలవిరాట్ పై చందన కవచం తొలగించిన అనంతరం శుక్రవారం తొలిసారిగా శ్రీ స్వామి వారు అసలు రూపంలో భక్తులకు సాక్షాత్కరించారు, అంతకుముందు ఆలయ గర్భగుడిలో ఆలయ పేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో మహా సంప్రోక్షణ, జపాలు, పారాయణాలు, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, తొలి ఆరాధన పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి నిజ రూప దర్శనం కల్పించారు, స్వామివారి సహజ రూపాన్ని చూసేందుకు తరలి వచ్చిన భక్తులు తొలిసారి దర్శనం చేసుకోవడం తమ జన్మలో అరుదైన అదృష్టమని తరించుకున్నారు, ఇదిలా ఉండగా, ఉత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారికి భద్రాచలం రాముల వారి ఆలయ అధికారులు, అర్చకులు పట్టు వస్త్రాలను కొండగట్టుకు తీసుకువచ్చారు, ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సాంప్రదాయ రీతిలో వారికి స్వాగతం పలికి పట్టు వస్త్రాలను ఎదుర్కొని స్వామివారి సన్నిధికి తీసుకువచ్చి సమర్పించారు,కాగా ఆలయంలో గురువారం సాయంత్రం యంత్ర ప్రతిష్టాపన చేసిన సుదర్శన చక్రాలు కలశాలకు జీయర్ స్వాములు ఆధ్వర్యంలో ప్రధాన ఆలయం పై వెంకటేశ్వర స్వామి వారి సుదర్శన చక్రాలు, కలశాలు, అమ్మవారి కలశం రాజగోపురంపై ఐదు కలశాలు, ఉత్తర ద్వారం పై మూడు కలశాలకు కుంభాభిషేకాలను ఘనంగా నిర్వహించారు, ఇదిలా ఉండగా, స్వామి వారి నిజరూప దర్శన కార్యక్రమానికి శుక్రవారం రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి, రామగుండం ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వం పల్లి సత్యనారాయణ, రాష్ట్ర వెలమ సంక్షేమ మండలి చైర్మన్ నర్సింగారావు తోపాటు పలువురు నాయకులు అధికారులు దర్శించుకున్నారు, ..నేడు కొండగట్టుకో మంత్రి పొన్నం రా? కొండగట్టు ఆంజనేయ స్వామి నిజ స్వరూప దర్శనం కార్యక్రమాలకు శనివారం రోజు రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు తెలిసింది, తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన కొండగట్టు లోని మహమాన్విత శక్తి స్వరూపం గల శ్రీ స్వామివారి అసలు రూపం దర్శనం చేసుకునేందుకు రాష్ట్ర నలుమూలల ల నుండి వివిఐపీలు హాజరుకానున్నారు, అంతే కాకుండా మరో 40 రోజుల పాటు భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పిస్తున్నందున, డిసెంబర్ 29 వరకు ప్రతిరోజు 50 వేలకు పైగానే భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా,

గడిగొప్పుల ఎల్లయ్య చిత్రపటానికి
పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన గడిగొప్పుల ఎల్లయ్య పెద్దకర్మ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎల్లయ్య కుమారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఎల్లయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

